తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : రత్నం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
9 అక్టోబర్ 2025
సంపుటి 51
సంచిక 3
పేజీలు 7
వెల రూ. 5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

## బీసీ రిజర్వేషన్ల అంశంపై వాడివేడిగా వాదనలు
### – విచారణ నేటికి వాయిదా వేసిన హైకోర్టు

- ❖ గురువారం మధ్యాహ్నం తదుపరి వాదనలు వింటామన్న హైకోర్టు
- ❖ రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యాంగ విరుద్ధమన్న పిటిషనర్
- ❖ సమగ్ర అధ్యయనం తర్వాతే బిల్లు తీసుకువచ్చామన్న ప్రభుత్వం




తరంగాలు న్యూస్ / డెస్క్ : తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో విచారణ జరిగింది. తదుపరి విచారణను గురువారం మధ్యాహ్నం 2.15 గంటలకు వాయిదా వేసింది. స్థానిక ఎన్నికలకు గురువారం నోటిఫికేషన్ జారీ చేస్తే స్టే ఇవ్వాలని పిటిషనర్ కోరారు. పిటిషనర్ విజ్ఞప్తిని న్యాయస్థానం పరిగణనలోకి తీసుకోలేదు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జీవో జారీ చేసింది. ఈ జీవోను పలువురు హైకోర్టులో సవాల్ చేశారు. మరోవైపు, బీసీ రిజర్వేషన్లకు అనుకూలంగా ఆర్. కృష్ణయ్య, వి. హనుమంతరావుతో పాటు పలువురు బీసీ నాయకులు ఇంప్లీడ్ అయ్యారు. అన్ని పిటిషన్లను కలిపి సీజే జస్టిస్ ఏకే సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం విచారణ చేపట్టింది. పిటిషనర్ల తరపు న్యాయవాది వాదనలు వినిపిస్తూ, రిజర్వేషన్లు 50 శాతం దాటడం రాజ్యంగ విరుద్ధమని అన్నారు. విద్య, ఉద్యోగాల్లో 50 శాతం దాటినా రాజకీయ రిజర్వేషన్లు పెంచరాదని అన్నారు. ఏజెన్సీల్లో ఎస్టీలకు మాత్రమే రిజర్వేషన్ సీలింగ్ వర్తించదని పేర్కొన్నారు. 42 శాతం రిజర్వేషన్లకు శాస్త్రీయ ఆధారాలు చూపలేదని, బీసీ కులగణన చేశారు కానీ బహిర్గతం చేయలేదని కోర్టుకు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ జనాభాను పరిగణనలోకి తీసుకోకుండా బీసీ రిజర్వేషన్లు ఎలా పెంచుతారని ప్రశ్నించారు. 2018లో 34 శాతం బీసీ రిజర్వేషన్లను ఇదే న్యాయస్థానం కొట్టివేసిందని గుర్తు చేశారు. రాజ్యాంగబద్ధ ఎన్నికల నిర్వహణకు తాము వ్యతిరేకం కాదని, రాజ్యాంగ విరుద్ధంగా నిర్వహిస్తే ఎలా అని ప్రశ్నించారు. ప్రభుత్వం తరఫున అభిషేక్ మను సింఘ్వీ వాదనలు వినిపించారు. బీసీ రిజర్వేషన్ల బిల్లును అన్ని పార్టీలు ఏకగ్రీవంగా ఆమోదించాయని కోర్టుకు తెలిపారు. రాజకీయాలకతీతంగా మద్దతు లభించిన తర్వాత జీవోపై స్టే ఇవ్వాలని కోరడం సరికాదని అన్నారు. సమగ్ర కులగణన ద్వారానే ప్రభుత్వం ముందుకు వెళుతోందని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం నిర్ణయాలు తీసుకునే అధికారం ప్రభుత్వానికి ఉందని, కానీ డెడికేటెడ్ కమిషన్ ఇచ్చిన నివేదిక ఆధారంగా ప్రభుత్వం రిజర్వేషన్లను 50 శాతానికి మించి పెంచవచ్చని తెలిపారు. శాసన వ్యవస్థ చేసిన చట్టాన్ని ఎవరూ ప్రశ్నించలేరని సింఘ్వీ అన్నారు. సవరణ చేసినా, చట్టం చేసినా శాసన వ్యవస్థదే నిర్ణయమని అన్నారు. చట్టసభలు చేసిన చట్టాలను కొంతమంది గవర్నర్లు త్రిశంకు స్వర్గంలో ఉంచుతున్నారని కోర్టుకు తెలిపారు. కానీ నెలల పాటు ఏ నిర్ణయమూ చెప్పడం లేదని, బిల్లును ఆమోదించడం లేదు లేదా తిరస్కరించడం లేదని తెలిపారు. బీసీ రిజర్వేషన్ బిల్లు విషయంలోనూ గవర్నర్ ఇలాగే వ్యవహరించారని కోర్టు దృష్టికి తీసుకువచ్చారు. వారి చర్యల వల్ల ప్రజల ఆకాంక్షలు నెరవేరడం లేదని అన్నారు. ఇప్పటికే ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఈ ప్రక్రియలో కోర్టులు జోక్యం చేసుకోవద్దనే తీర్పులు ఉన్నాయని అన్నారు. ఈ సమయంలో స్టే ఇవ్వడం సరికాదని కోర్టుకు విజ్ఞప్తి చేశారు. సమగ్ర అధ్యయనం తర్వాతే ఈ బిల్లును ప్రభుత్వం తీసుకువచ్చిందని, పూర్తి వాదనలు విన్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరారు. అనంతరం హైకోర్టు తదుపరి విచారణను గురువారానికి వాయిదా వేసింది.

## నేడు స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్..
### - కలెక్టర్లకు ఈసీ ఆదేశాలు

- నోటిఫికేషన్‌కు తెలంగాణ హైకోర్టులో తొలగిన అడ్డంకులు
- నామినేషన్లు, శాంతిభద్రతలపై ఈసీ సూచనలు
- ఎన్నికలకు సిద్ధంగా ఉన్నామని తెలిపిన కలెక్టర్లు




తరంగాలు న్యూస్ / డెస్క్ : స్థానిక సంస్థల ఎన్నికల నోటిఫికేషన్‌కు తెలంగాణ హైకోర్టులో అడ్డంకులు తొలగిన నేపథ్యంలో, రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించింది. నామినేషన్లు, శాంతిభద్రతలపై ఈసీ కీలక సూచనలు చేసింది. ఎన్నికల నిర్వహణకు సిద్ధంగా ఉన్నామని కలెక్టర్లు ఈసీకి తెలియజేశారు. గురువారం ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేయకుండా చూడాలని పిటిషనర్లు కోరగా, హైకోర్టు నిరాకరించింది.

**ఏజీతో తెలంగాణ బీసీ మంత్రుల భేటీ..**

అడ్వొకేట్ జనరల్ సుదర్శన్ రెడ్డితో తెలంగాణ బీసీ మంత్రులు సమావేశమయ్యారు. బీసీ రిజర్వేషన్లపై గురువారం తుది విచారణ ఉన్న నేపథ్యంలో హైకోర్టులో వ్యవహరించాల్సిన అంశాలపై చర్చించారు. కోర్టు తీర్పు ప్రభుత్వానికి అనుకూలంగానే ఉంటుందని మంత్రులు ధీమా వ్యక్తం చేశారు. బుధవారం నాడు హైకోర్టులో జరిగిన వాదనలపై మంత్రులు సమీక్ష నిర్వహించారు. న్యాయస్థానంలో బలమైన వాదనలు వినిపించారంటూ న్యాయవాదులను అభినందించారు.

## జూబ్లీహిల్స్ లో పోటీ చేస్తా.. అవకాశం ఇవ్వండి - మాధవీలత



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తికరంగా మారిన జూబ్లీహిల్స్ శాసనసభ ఉప ఎన్నికల బరిలో నిలిచేందుకు తాను సిద్ధంగా ఉన్నట్లు బీజేపీ నాయకురాలు మాధవీలత ప్రకటించారు. పార్టీ అధిష్ఠానం అవకాశం ఇస్తే ఎన్నికల యుద్ధానికి తాను సిద్ధమని ఆమె స్పష్టం చేశారు. బుధవారం మీడియా ప్రతినిధులతో మాట్లాడిన ఆమె, కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలపై తీవ్ర విమర్శలు చేశారు. ఈ సందర్భంగా మాధవీలత మాట్లాడుతూ, "బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల పాలనల వల్ల తెలంగాణ ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. ఇప్పుడు రాష్ట్ర ప్రజలు మార్పు కోరుకుంటున్నారు. అధిష్ఠానం పరిశీలిస్తున్న అభ్యర్థుల జాబితాలో నా పేరు కూడా ఉందని తెలిసింది. పార్టీ నాకు అవకాశం కల్పిస్తే జూబ్లీహిల్స్‌లో తప్పకుండా పోటీ చేస్తాను" అని ధీమా వ్యక్తం చేశారు. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ ఆకస్మిక మరణంతో జూబ్లీహిల్స్ నియోజకవర్గానికి ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఎన్నికను అన్ని ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. సిట్టింగ్ స్థానాన్ని నిలబెట్టుకోవాలని బీఆర్ఎస్ పట్టుదలగా ఉండగా, ఎలాగైనా గెలిచి తమ బలాన్ని చాటాలని కాంగ్రెస్, బీజేపీలు గట్టి ప్రయత్నాలు చేస్తున్నాయి. షెడ్యూల్ విడుదల కావడంతో నియోజకవర్గంలో ప్రచార పర్వం ఊపందుకోనుంది. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో మొత్తం ఓటర్ల సంఖ్య 3,99,000గా ఉంది. వీరిలో 2,07,382 మంది పురుషులు, 1,91,593 మంది మహిళలతో పాటు 25 మంది ట్రాన్స్‌జెండర్ ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు.

## జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలిస్తేనే ప్రభుత్వానికి చెక్ పడుతుంది - కేటీఆర్, హరీశ్ రావు

- ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు దిశానిర్దేశనం
- కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని వ్యాఖ్య
- ఎన్నికల ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని సూచన



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపొందినప్పుడే రాష్ట్ర ప్రభుత్వానికి అడ్డుకట్ట వేయగలమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు స్పష్టం చేశారు. ఉప ఎన్నికల్లో ఐక్యంగా పనిచేసి పార్టీ అభ్యర్థి మాగంటి సునీత విజయానికి కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలపై కేటీఆర్, హరీశ్ రావు పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత నెలకొందని అన్నారు. దీనిని సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఎన్నికల బాధ్యతలు అప్పగించిన మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇన్‌ఛార్జిలు సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఎవరికి అప్పగించిన పనులకు వారు పూర్తిస్థాయిలో బాధ్యత వహించాలని తెలిపారు. బాకీ కార్డుల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఉదయం, సాయంత్రం వేళల్లో పాదయాత్రలు చేపట్టాలని అన్నారు. బూత్ కమిటీలు నిరంతరం ఓటర్లతో సంప్రదింపులు జరపాలని పేర్కొన్నారు. ఉప ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలవాలని ఆకాంక్షించారు. ప్రచారం చివరి దశలో రోడ్డు షోలు నిర్వహించాలని నిర్ణయించారు.



## మూడు దగ్గు మందులను నిషేధించిన తెలంగాణ ప్రభుత్వం

- ఇతర రాష్ట్రాల్లో 16 మంది చిన్నారుల మృతితో అప్రమత్తమైన సర్కార్
- రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్, కోల్డ్‌రిఫ్ సిరప్‌ల అమ్మకాలు తక్షణమే బంద్
- వైద్యుడి చీటీ లేకుండా దగ్గు మందులు వాడొద్దని తల్లిదండ్రులకు సూచన



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : చిన్నారుల ఆరోగ్య భద్రత విషయంలో తెలంగాణ ప్రభుత్వం అత్యంత కీలకమైన నిర్ణయం తీసుకుంది. తీవ్రమైన అనారోగ్యానికి, మరణాలకు కారణమవుతున్నాయని ఆరోపణలు ఎదుర్కొంటున్న మూడు దగ్గు మందుల (సిరప్‌ల) అమ్మకాలపై తక్షణమే నిషేధం విధిస్తూ అధికారికంగా ఉత్తర్వులు జారీ చేసింది. రీలైఫ్, రెస్పీఫ్రెష్-టీఆర్ అనే సిరప్‌లను విక్రయించరాదని స్పష్టం చేసింది. కోల్డ్ రిఫ్ దగ్గుమందు వాడకంపైనా కొన్ని రోజుల కిందటే నిషేధం విధించింది. ఇతర రాష్ట్రాల్లో చోటుచేసుకున్న విషాదకర ఘటనలే ఈ నిర్ణయానికి ప్రధాన కారణంగా నిలిచాయి. మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో కోల్డ్‌రిఫ్ అనే సిరప్ వాడటం వల్ల 16 మంది చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. ఈ ఘటనల నేపథ్యంలో తెలంగాణ ప్రభుత్వం అప్రమత్తమైంది. కాంచీపురం కేంద్రంగా పనిచేసే స్రెసన్ ఫార్మాస్యూటికల్స్ సంస్థ తయారు చేసిన ఈ కోల్డ్‌రిఫ్ సిరప్‌పై ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ అధికారులు కూడా దృష్టి సారించారు. ఈ నిషేధాన్ని రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ ఆసుపత్రులు, ఫార్మసీలు తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వం కఠిన ఆదేశాలు జారీ చేసింది. అదే సమయంలో, వైద్యుల పర్యవేక్షణ లేకుండా, ప్రిస్క్రిప్షన్ లేకుండా పిల్లలకు ఎలాంటి దగ్గు, జలుబు సిరప్‌లను ఇవ్వకూడదని తల్లిదండ్రులకు ప్రభుత్వం గట్టిగా సూచించింది. పిల్లల విషయంలో స్వంత వైద్యం ప్రమాదకరమని, ఏ చిన్న అనారోగ్యానికైనా తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని అధికారులు హెచ్చరించారు.



## జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరు ఖరారు



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజకవర్గం ఉప ఎన్నికకు కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిగా నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసింది. దీనికి సంబంధించిన ఏఐసీసీ అధికారిక ప్రకటనను విడుదల చేసింది. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక టిక్కెట్ కోసం అధికార పార్టీ నుంచి పలువురు ఆశావహులు పోటీ పడ్డారు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు పార్టీ యువ నాయకుడు నవీన్ యాదవ్, మాజీ ఎంపీ అంజన్ కుమార్ యాదవ్, సీఎన్ రెడ్డి పేర్లను అధిష్ఠానానికి పంపించారు. మాజీ మేయర్ బొంతు రామ్మోహన్ పేరు కూడా పరిశీలనలో ఉన్నప్పటికీ, ఆయన పోటీలో లేనని నిన్న స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో, అధిష్ఠానం వారి పేర్లను పరిశీలించి నవీన్ యాదవ్ పేరును ఖరారు చేసింది. జూబ్లీహిల్స్ అసెంబ్లీ స్థానానికి ఉప ఎన్నికల షెడ్యూల్‌ను ఎన్నికల సంఘం నిన్న విడుదల చేసింది. నవంబర్ 11వ తేదీన పోలింగ్ జరగనుండగా, 14న ఓట్ల లెక్కింపు ఉంటుంది. సిట్టింగ్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మరణించడంతో జూబ్లీహిల్స్ ఉపఎన్నిక అనివార్యమైంది.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లు గెలుచుకుంటాం
### - మహేశ్ కుమార్ గౌడ్

**బీసీ రిజర్వేషన్ల అంశంపై హైకోర్టులో బలమైన వాదనలు వినిపించామని వెల్లడి**

**బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతామన్న టీపీసీసీ చీఫ్**



తరంగాలు న్యూస్ / హైదరాబాద్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో 90 శాతం సీట్లను గెలుచుకుంటామని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. బీసీ రిజర్వేషన్లపై హైకోర్టులో విచారణ రేపటికి వాయిదా పడిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ, తెలంగాణలో బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర ప్రభుత్వం తరఫున న్యాయవాదులు హైకోర్టులో బలమైన వాదనలు వినిపించారని తెలిపారు. గురువారం ఉదయం నుంచి ఎంపీటీసీ, జెడ్పీటీసీ నామినేషన్ల స్వీకరణ ఉంటుందని ఆయన పేర్కొన్నారు. బీసీ రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేసి తీరుతామని స్పష్టం చేశారు. న్యాయస్థానంలో విజయం సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు. బీసీల నోట మద్ద లాక్కోవడానికి బీజేపీ ప్రయత్నిస్తోందని విమర్శించారు. బీసీల బిల్లుకు అసెంబ్లీలో అన్ని పార్టీలు మద్దతు ఇచ్చాయని గుర్తుచేశారు.

## 2027 నాటికి రూ.3 లక్షల కోట్లు దాటనున్న భారతదేశ మీడియా, వినోద రంగం విలువ



తరంగాలు న్యూస్ / డెస్క్ : భారత మీడియా, వినోద రంగం అద్భుతమైన వృద్ధి పథంలో దూసుకెళుతోంది. కంటెంట్, సృజనాత్మకత, సాంకేతికత కలయికతో ఈ రంగం ఆర్థిక వ్యవస్థకు కీలక చోదక శక్తిగా మారుతోంది. 2024లో రూ.2.5 లక్షల కోట్ల విలువ కలిగిన ఈ రంగం, రాబోయే మూడేళ్లలో అంటే 2027 నాటికి రూ.3 లక్షల కోట్ల మైలురాయిని అధిగమించనుందని టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా (ట్రాయ్) ఛైర్మన్ అనిల్ కుమార్ లహోటి అంచనా వేశారు. ఫిక్కీ ఫ్రేమ్స్ 25వ సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఈ రంగం భవిష్యత్తుకు సంబంధించిన కీలక అంశాలను పంచుకున్నారు. భారత ఆర్థిక వ్యవస్థలో మీడియా, వినోద రంగం ప్రాముఖ్యతను లహోటి ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతేడాది ఈ రంగం నుంచి రూ.2.5 లక్షల కోట్ల ఆదాయం సమకూరగా, అందులో కేవలం టెలివిజన్, ప్రసార విభాగం వాటాయే దాదాపు రూ.68,000 కోట్లుగా ఉందని ఆయన తెలిపారు. అనలాగ్ నుంచి డిజిటల్, అక్కడి నుంచి 4G ప్రసారాల వరకు ఈ రంగం సాంకేతికంగా ఎంతో పరిణితి సాధించిందని అన్నారు. స్మార్ట్ టీవీలు, 5G టెక్నాలజీ, ఓటీటీ ప్లాట్‌ఫామ్‌ల రాకతో వినియోగదారుల సంఖ్య 60 కోట్లు దాటిందని, ఇది అసాధారణమైన మార్పు అని పేర్కొన్నారు. అయితే, ఈ డిజిటల్ విప్లవం కొనసాగుతున్నప్పటికీ, దేశంలోని 190 మిలియన్ల గృహాల్లో ఇప్పటికీ సంప్రదాయ లీనియర్ టెలివిజన్‌దే ఆధిపత్యమని ఆయన గుర్తుచేశారు. ఈ వేగవంతమైన వృద్ధిని సమర్థవంతంగా నిర్వహించేందుకు నియంత్రణ, ఆవిష్కరణల మధ్య సమతుల్యత చాలా అవసరమని లహోటి స్పష్టం చేశారు. "ఆవిష్కరణలు, ఆరోగ్యకరమైన పోటీ ద్వారా క్రమబద్ధమైన వృద్ధిని ప్రోత్సహించడమే ట్రాయ్ విధానం. అదే సమయంలో, వినియోగదారులకు పూర్తి పారదర్శకత కల్పించడం, చిన్న సంస్థల ప్రయోజనాలను కాపాడటం కూడా మా బాధ్యత" అని ఆయన వివరించారు.

## నేరాల నియంత్రణ కై విస్తృత తనిఖీలు - జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు



తరంగాలు న్యూస్ / మెదక్, అక్టోబర్ 08 : నేరాల నియంత్రణ కై విస్తృత తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు అన్నారు. జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఆదేశాల మేరకు బుధవారం తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు నిర్వహించారు. ముఖ్యంగా బస్ స్టేషన్, దాబాలు, హెూటళ్లు, పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా ఉండే ప్రాంతాలలో హెరాయిన్, డ్రగ్స్ వంటి నిషేధిత పదార్థాల మీద బాంబ్ స్క్వాడ్, నార్కోటిక్ డాగ్ బృందాలతో క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రతి మూలను పరిశీలించారు. ప్రజల భద్రతను కాపాడటం, నేరాలను అరికట్టడం, అలాగే అక్రమ మాదకద్రవ్యాల రవాణా వినియోగంపై కఠిన చర్యలు తీసుకోవడమే ఈ చర్యల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ప్రజలు ఎక్కడైనా అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. పోలీసులు 24 గంటలు ప్రజల భద్రత కోసం కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారని, ప్రజల సహకారం అత్యంత అవసరమని తెలిపారు. భవిష్యత్తులో ఇలాంటి తనిఖీలు మరింతగా నిర్వహించడం జరుగుతుందని, జిల్లా వ్యాప్తంగా శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఎస్ఐ జ్యోతి, ఏఎస్సై శ్రీనివాస్, డాగ్ స్క్వాడ్ శ్రావణ్, బాంబ్ స్క్వాడ్ సిద్దిరాములు, సిబ్బంది పాల్గొన్నారు.

## జిల్లా తైక్వాండో అండర్ 14 పోటీలకు ఎస్.కె సైఫ్ అలీ, ఎన్ హర్షిత్ లు ఎంపిక



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్.0 8, తరంగాలు : 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఉమ్మడి వరంగల్ జిల్లా తైక్వాండో అండర్ 14 ఇయర్ పోటీలు బుధవారం మహబూబాబాద్ లోని ఎన్టీఆర్ స్టేడియం లో నిర్వహించగా ఈ పోటీల్లో మహబూబాబాద్ జిల్లాలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్ విద్యార్థులు ఎస్.కె.సైఫ్ అలీ, ఎస్. హర్షిత్ లు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపల్ డిఆర్.జి శ్రీనివాస రావు ఒక ప్రకటనలో తెలిపారు, పి ఈ టి నసీరుద్దీన్ మాట్లాడుతూ సైఫ్ అలీ అండర్ 14 ఇయర్స్ 32 కిలోల విభాగంలో ఉమ్మడి వరంగల్ జిల్లా లో ప్రథమ స్థానంలో నిలిచి ఈ నెల 10వ తేదీన నిజామాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనబోతున్నాడని అదేవిధంగా హర్షిత్ కూడా అండర్ 14 (23 కిలోల) విభాగం లో రాష్ట్ర స్థాయి కి ఎంపికయ్యాడని వీరు రాష్ట్ర స్థాయి లో మహబూబాబాద్ జిల్లా పేరు నిలపాలని అన్నారు.

## క్షయ వ్యాధి అంతం మన పంతం

### - క్షయ వ్యాధిపై నెలవారి సమీక్ష సమావేశం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్



మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్. 08, తరంగాలు : బుధవారం ఐ.డి.ఓ.సి లోని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి రవి రాథోడ్ సంబంధిత అధికారులతో క్షయ వ్యాధి నెలవారి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ, రెండు వారాల మించి దగ్గు ఉన్న వారందరినీ, గుర్తించి తెమడ పరీక్ష చేయించాలని, అవసరమైతే ఎక్రే కూడా తీయించడానికి గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ కి పంపించాలని, టీబీ వ్యాధి ఆరు నెలలు మందులు వాడినచోనయంచేయబడుతుందని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో స్పుటం క్యాంప్స్ పెట్టాలని, జిల్లాలో క్షయ వ్యాధి అంతం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ విజయకుమార్, డబ్ల్యూహెచ్వో కన్సల్టెంట్ డాక్టర్ బ్లేస్సి, కె.వి.రాజు హెల్త్ ఎడ్యుకేటర్,టీబీ కోఆర్డినేటర్ నీలిమా శ్వేత, అశోక్, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్, ల్యాబ్ టెక్నీషియన్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు అర్హత సాధించిన ఆర్డీఎఫ్ కళాశాల విద్యార్థినులు



పర్వతగిరి, తరంగాలు (అక్టోబర్ 8) : పర్వతగిరి మండలం కల్లెడ గ్రామంలోని ఆర్డీఎఫ్ వనిత అచ్చుత పాయ్ జూనియర్ కళాశాల విద్యార్థినులు హన్మకొండలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి ఎస్జిఫ్ అండర్ 19 బాలికల విభాగం కబడ్డీ పోటీల్లో ఆర్డీఎఫ్ కళాశాల నుండి నలుగురు విద్యార్థులు మెరుగైన ప్రదర్శన కనబరచి,రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలలో తమ ప్రతిభను చాటి,రాష్ట్ర స్థాయికి అర్హత సాధించారని ప్రిన్సిపల్ ఆడెపు జనార్ధన్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ జనార్ధన్ మాట్లాడుతూ.. ఎంపికైన విద్యార్థినులు ఎం. స్వాతి (ఎంఎల్టీ) ప్రథమ సంవత్సరం, ఎం. అంజలి, ఎ.అంకిత (ఎంఎల్టీ) ద్వితీయ సంవత్సరం, ఎస్.రాజేశ్వరి (ఎంపీసీ) ద్వితీయ సంవత్సరం చదువుచున్నారని, విద్యార్థినులు క్రీడా రంగంలో విజయం సాధించడం సంతోషకరంగా ఉందని, రాష్ట్ర స్థాయిలో కూడా మెరుగైన ప్రదర్శన కనబరచాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులకు శిక్షణ ఇచ్చిన పిడి. కోకిల, కళాశాల అకాడమిక్ హెడ్ ప్రవీణ్ కుమార్,వైస్ ప్రిన్సిపాల్ రాజు,అధ్యాపకులు జయ శంకర్, శ్రీధర్, మహేశ్వర్, సైదులు, సంతోష్, దంజ్య, గుంషావళి, శ్రీలత, ధనలక్ష్మి, తిరుమల తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకులను నిలదీయాలి



నర్సంపేట రూరల్ అక్టోబర్ 08 తరంగాలు : స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓటు అడిగేందుకు వచ్చే కాంగ్రెస్ పార్టీ నాయకులను ప్రజలు నిలదీయాలని సర్పంచ్ ల ఫోరం నర్సంపేట మండల మాజీ అధ్యక్షుడు కొడారి రవి పిలుపునిచ్చారు. మండలంలోని రామవరం మరియు రంగంపల్లె గ్రామాలలో గ్రామ పార్టీ అధ్యక్షులు జినుకల విజేందర్ అధ్యక్షతన కాంగ్రెస్ బాకీ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొడారి రవి మాట్లాడుతూ గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అమలు చేయలేని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని ఇప్పుడు హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందన్నారు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులకు తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు వడ్లకొండ కిషన్ మోతే రాజిరెడ్డి జయకృష్ణ ఈరెల్లి సాంబయ్య జీనుకల మొగిలి బాబు ఆరేపల్లి రాజేందర్ రాజయ్య యాకూబ్ శనిగరం సురేష్ తో పాటు తదితరులు ఉన్నారు.

## ఎగవేతల ప్రభుత్వంగా కాంగ్రెస్

### - కాంగ్రెస్ బాకీ కార్డులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే పెద్ది





నర్సంపేట అక్టోబర్ 08 తరంగాలు : కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఆంటీలు 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలో కి వచ్చాక హామీలను మరచి తెలంగాణ ప్రజలను మోసం చేస్తుందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి విమర్శించారు. చెన్నారావుపేట మండల కేంద్రంలో బుధవారం బి.ఆర్.ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ బాకీ కార్డులను పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆరు గ్యారెంటీలు 420 హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిందని అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్న ఇప్పటివరకు ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయలేదని మండిపడ్డారు రేవంత్ రెడ్డి ప్రభుత్వం రైతులను మహిళలను యువకులను నిరుద్యోగులను వృద్ధులను ఇలా అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని రైతులకు రెండు లక్షల వరకు రుణమాఫీ చేస్తానని గద్దెనెక్కాక అరకొర మాఫీ చేసి రైతులను మోసం చేసిందని రైతు భరోసాను ఎగ్గొట్టి యాసంగి వర్లకు బోనస్ ఇవ్వలేదని పంటలకు సరిపడా యూరియాను అందివ్వకుండా రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందని మండిపడ్డారు యూరియా అంధక పంటల దిగుబడి తగ్గిందని చేతికొచ్చిన కొద్దిపాటి పంటలకు గిట్టుబాటు ధర లేక ఇప్పటివరకు మొక్కలు మరియు పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనం అన్నారు. ఎన్నికలకు ముందు 18 సంవత్సరాలు నిండిన ప్రతి మహిళకు మహాలక్ష్మి పథకం కింద నెలకు 2500 చొప్పున ఇస్తామని కళ్యాణ లక్ష్మి పథకం కింద లక్ష రూపాయలతో పాటు తులం బంగారం అదనంగా ఇస్తామని చెప్పి ఆడబిడ్డలను మోసం చేసిందన్నారు. వృద్ధులకు నెలకు 400 రూపాయల పెన్షన్ ఇంట్లో అవ్వ తాతలకు ఇద్దరికీ ఇస్తామని హామీ ఇచ్చారని నిరుద్యోగులకు యువతీ యువకులకు సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు స్కూటీలు ఇస్తామని మోసం చేసిందన్నారు ప్రభుత్వం గద్దెనెక్కి 22 నెలలుగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను మరిచి తప్పించుకు తిరుగుతున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో నిలదీయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు బాకీ కార్డులో ఉన్న ప్రతి హామీని నెరవేర్చిన తర్వాతనే కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామాలలో ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందన్నారు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయకపోతే రేపు పోటీ చేసే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు జడ్పిటిసి ఎంపీటీసీ సర్పంచ్ నిండా మునగడం ఖాయమన్నారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బాల్నే వెంకన్న మండల ఎన్నికల కన్వీనర్ జక్కా అశోక్ యాదవ్ పిఎసిఎస్ చైర్మన్లు చింతకింది వంశీ మురారి రవి మాజీ జెడ్పిటిసి పత్తి నాయక్ మాజీ ఎంపీపీ మండల అధికార ప్రతినిధి కంది కృష్ణ చైతన్య మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అనుముల కుమారస్వామి అమ్మ రాజేష్ కొండవీటి ప్రదీప్ కుమార్ మండల ప్రధాన కార్యదర్శి భూక్య రవీందర్ డైరెక్టర్లు ఉపాధ్యక్షులు మండల కార్యదర్శిలు కోశాధికారి మండల యూత్ ప్రెసిడెంట్ అన్ని గ్రామ పార్టీ అధ్యక్షులు యూత్ నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు మండల నాయకులు గ్రామ నాయకులు పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది "క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ "





ఖమ్మం ప్రతినిధి, అక్టోబర్ 08,తరంగాలు : శ్రీ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్‌లో ఫైనల్ ఇయర్ విద్యార్థుల కోసం రెండు వారాల క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ ( సి ఆర్ టి) ప్రోగ్రాం బుధవారం ఘనంగా ప్రారంభమైంది. ఈ కార్యక్రమం అక్టోబర్ 8 నుండి 18, 2025 వరకు కొనసాగనుంది. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ మాట్లాడుతూ శ్రీ చైతన్య విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా నూతన టెక్నాలజీలపై ఎప్పటికప్పుడు నిరంతరం శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తుందని,ఈ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థుల్లో టెక్నికల్, కమ్యూనికేషన్, ఆప్టిట్యూడ్ స్కిల్స్, కోడింగ్ మరియు పరిశ్రమ అవసరాలకు తగిన విధంగా విద్యార్థులను సిద్ధం చేస్తున్నామని, ఈ శిక్షణ ద్వారా క్యాంపస్ రిక్రూట్మెంట్ల లో విద్యార్థులు కళాశాల విడిచి బయటకు వెళ్ళకముందే అమెజాన్, విప్రో, ఇన్ఫోసిస్,టిసిఎస్ వంటి మల్టీ నేషనల్ కంపెనీలో ఉద్యోగావకాశాలను పొందగలుగుతున్నారని ఇది విద్యార్థుల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తుంది అని అన్నారు. రిసోర్స్ పర్సన్ కొండారెడ్డి, సీనియర్ టెక్నికల్ హెడ్ - కాయిన్ టెక్నాలజీస్ మాట్లాడుతూ, ఈరోజు పరిశ్రమలు కేవలం సబ్జెక్ట్ నాలెడ్జ్‌కే కాకుండా, ప్రాబ్లమ్ సాల్వింగ్, టీమ్ వర్క్, మరియు ఇన్నోవేటివ్ థింకింగ్‌పై దృష్టి పెడుతున్నాయి. విద్యార్థులు నిరంతరంగా నేర్చుకునే అలవాటు కలిగి ఉండాలి. ఈ ట్రైనింగ్ మీ భవిష్యత్ ఉద్యోగ జీవనానికి పునాది అవుతుంది అని అన్నారు. కళాశాల డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకుంటే మంచి కంపెనీల్లో స్థిరపడగలరు. ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని నిరూపించుకోవాలి అని సూచించారు. కళాశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డాక్టర్ సాయి గీతిక మాట్లాడుతూ క్యాంపస్ రిక్రూట్మెంట్ అనేది విద్యార్థుల ప్రతిభను ప్రదర్శించే వేదిక మాత్రమే కాకుండా, కెరీర్‌లో తొలి అడుగు కూడా అని,విద్యార్థులు శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకుంటే మంచి కంపెనీల్లో స్థిరపడగలరు. ప్రతి విద్యార్థి తన నైపుణ్యాన్ని నిరూపించుకోవాలి అని అన్నారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జె. లక్ష్మీనారాయణ మాట్లాడుతూ,అకడమిక్ జ్ఞానంతో పాటు ప్రాక్టికల్ మరియు కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా సమానంగా అవసరం అని సి ఆర్ టి ప్రోగ్రామ్ ద్వారా విద్యార్థులు తమ వ్యక్తిత్వ వికాసాన్ని పెంపొందించుకోవాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అకాడమిక్ డీన్ డాక్టర్ వి సుదర్శన్, ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్ ఆఫీసర్ డాక్టర్ రాజేష్,అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ వైశాలి, పాలిటెక్నిక్ ఇన్చార్జి సిహెచ్ కృష్ణ ప్రసాద్, వివిధ విభాగాల అధిపతులు డాక్టర్ చిరంజీవి, డా.ప్రణతి, డా. జ్యోతి, శ్రీ కుమార్ పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజల కోసం పోరాడే సిపిఐని గెలిపించండి

- సిపిఐ జిల్లా కార్యవర్గసభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్
- ఉప్పుగళ్లు గ్రామంలో సిపిఐలో చేరిన అనేకమంది యువకులు
- పార్టీలో చేరిన వారికి కండువాలు కప్పి ఆహ్వానించిన సీపీఐ నేతలు

జఫర్గడ్ ప్రతినిధి, అక్టోబర్ 8, (తరంగాలు): స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై నిరంతరం పోరాడే సిపిఐ పార్టీని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీలుగా సర్పంచులుగా ప్రజా ప్రతినిధులుగా గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి.రమేష్ కోరారు. బుధవారం రోజున ఉప్పుగళ్ళ గ్రామంలో సిపిఐ పార్టీ సమావేశం పెండ్యాల. సమ్మయ్య అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మండల కార్యదర్శి జువారి రమేష్ హాజరై నూతనంగా పార్టీలో చేరిన వారిని అభినందించారు వారికి కండువాలు కప్పి ఆహ్వానించారు. సమాజంలో యువకులు రాజకీయంగా చైతన్యం కావాలన్నారు వీర తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో సమ సమాజ స్థాపన కోసం పనిచేయాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉప్పుగళ్ల గ్రామంలో సిపిఐ ఎర్రజెండా ఎగురవేయాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల నాయకులు అన్నెపు అజేయ్ ఎండీ జాఫర్ మంద బుచ్చయ్య, సాయిలు, ఎర్రం సతీష్, ఎర్రం మధు, శంకర్, వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు. సిపిఐలో గ్రామ యువకులు చేరిక ఉప్పుగళ్ల గ్రామంలో సిపిఐలో యువకులు పెద్ద సంఖ్యలో చేరారు.



సిపిఐ లో చేరిన వారిలో గాడుదుల రమేష్, కొమురయ్య, కృష్ణ, సతీష్, గదేపాక శ్రీశాంత్, రాజేష్, గదేపాక రంజిత్కుమార్, శ్రీకాంత్, గుండె రాజేష్,శివరాత్రి సతీశ్, గంగాదరి చంద్రశేఖర్, జి శ్రీకాంత్,చిన్న, శ్రీనివాస్ గదేపాక, మామిడ్ల అరుణ్ కుమార్,శివకుమార్, ఎర్రం శివ, బొల్లిపెల్లి సాయి, నల్లబోయినా వరుణ్, కస్తూరి ప్రవీణ్, కానిగంటి గణేష్, ఎర్రం శివాతో పాటు 25 కుటుంబాలు పార్టీ ప్రజా ఉద్యమాలకు ఆకర్షితులై పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు చేరిన వారిని పార్టీ నేతలు అభినందించారు ఈ చేరికలతో సిపిఐ పార్టీ మరింత బలపడిందని పేర్కొన్నారు.

# రంగాపురంలో ఘనంగా పోషణ మాసోత్సవాలు

## - పౌష్టికాహారం, పరిశుభ్రత పై అవగాహన

కేసముద్రం, మహబూబాబాద్, ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు : ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న పోషణ్ అభియాన్ (పోషణ మాసం) కార్యక్రమంలో భాగంగా బుధవారం కేసముద్రం మండలం, పెనుగొండ సెక్టార్ లోని రంగాపురం అంగన్ వాడీ కేంద్రంలో పోషణ మాసోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రంగాపురం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన పోషణ్ అభియాన్ కార్యక్రమానికి అంగన్ వాడీ సూపర్వైజర్ ఆర్. విజయ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. పిల్లలు బాలికలు, గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులలో పోషకాహార లోపాన్ని తగ్గించేందుకు అంగన్ వాడీ టీచర్లు వారికి సలహాలు,సూచనలు అందజేయాలని తెలిపారు.నేటి సుపోషిత కిశోర బాలికలే రేపటి శక్తివంతమైన మహిళలని, తల్లులు బాలింతలు,గర్భిణీ స్త్రీలు వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని సూపర్వైజర్ ఆర్.విజయ సూచించారు.ఈ సందర్భంగా వివిధ రకాల పండ్లు, కూరగాయలు, పాలు,గుడ్లు, ఆకు కూరలు,పప్పు దినుసుల ప్రదర్శన ఏర్పాటుచేసి పౌష్టికాహారం పై తల్లులు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, పిల్లలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడీ టీచర్లు కన్న జయమ్మ, ఎల్.ధనలక్ష్మి, ఎం.క్రాంతి, పి.పద్మజ తో పాటు పలువురు ఆయాలు,చిన్నారుల తల్లులు,గర్భిణీ స్త్రీలు, బాలింతలు పాల్గొన్నారు.



# రాష్ట్రంలో బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయం

## రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు : గ్రామ రాజకీయాలను శాసించే స్థానిక సంస్థల ఎన్నికలు చాలా ముఖ్యమైనవని, ఇవి నాయకులకు ఆక్సిజన్ వంటివని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా, ఏ రూపంలో వచ్చినా కూడా బీఆర్ఎస్ సిద్ధమేనని, విజయఢంకా మోగించడం తథ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సందర్భంగా ఖమ్మంలో బుధవారం సప్తపది ఫంక్షన్ హాలులో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు అధ్యక్షతన సన్నాహాక సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ రవిచంద్ర మాట్లాడుతూ, 22 నెలల కాంగ్రెస్ పాలనలో అభివృద్ధి పూర్తిగా కుంటుపడి రాష్ట్రం 10 ఏండ్లు వెనక్కి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ తిరిగి అధికారంలోకి వచ్చాక, మన నాయకులు కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అయ్యాక గొప్పగా చక్కదిద్దుతారన్నారు. కాంగ్రెస్ నాయకులు అలవికాని 432 హామీలిచ్చి, వాటిని అమలు చేయకుండా, ప్రతిపక్ష నాయకులు, పాత్రికేయులపై అక్రమంగా కేసులు పెడుతూ "డైవర్షన్ పాలిటిక్స్"కు పాల్పడుతున్నారని ఎంపీ రవిచంద్ర తూర్పారబట్టారు. ప్రజలు ఛీత్కరించుకుంటుండడంతో దిక్కుతోచని పాలకులు తమలో తాము గొడవలు పెట్టుకుంటూ మరింత పల్చనవుతున్నారని ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు. అధికార పక్షం నాయకుల ప్రోద్బలంతో కేసులు బనాయిస్తున్నా భయపడవద్దని, ఖమ్మం జిల్లా పోరాటాల ఖిల్లా అని, మన నాయకులు కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావులపై కూడా కేసులు పెట్టడం జరిగిందన్నారు. సీనియర్ జర్నలిస్టు సాంబశివరావుపై కేసు పెడితే పాత్రికేయులందరూ ఐకమత్యాన్ని చాటి చెప్పి ఆయనకు బాసటగా నిలిచారని ఎంపీ వద్దిరాజు గుర్తు చేశారు. అదే సంఘటిత శక్తిని మనమందరం కూడా ప్రదర్శిస్తూ సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు. ఇటీవల అధికార పార్టీ నుంచి రాష్ట్రమంతటా కూడా బీఆర్ఎస్ లోకి బాగా వలసలు పెరిగిపోయాయని, ఒక నెల రోజులు మనమందరం కష్టపడితే స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయఢంకా మోగించడం ఖాయమన్నారు. పంచాయతీ ఎన్నికలలో పట్టణాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, ఆ తర్వాత జరిగే మునిసిపల్ ఎన్నికలలో గ్రామాల నాయకులు పరస్పర సహకారం, సమన్వయంతో పని చేయడం ద్వారా ఘన విజయాలు నమోదు చేద్దామని ఎంపీ రవిచంద్ర చెప్పారు. తద్వారా ఖమ్మం జిల్లా రాజకీయ చిత్రపటాన్ని మార్చేయడంతో పాటు రాష్ట్రంలో పెనుమార్పునకు బాటవేద్దామని, 2028 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ కు ఘన విజయం చేకూర్చి కేసీఆర్ ను తిరిగి ముఖ్యమంత్రిని చేద్దామని ఎంపీ వద్దిరాజు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, కందాళ ఉపేందర్ రెడ్డి, బానోతు చంద్రావతి, జెడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్,






పార్టీ నాయకులు ఉప్పల వెంకటరమణ, బమ్మెర రాంమూర్తి, పగడాల నాగరాజు, తిరుమలరావు, బెల్లం వేణుగోపాల్, బానోతు మంజుల, కట్టా అజయ్ కుమార్, గిరిబాబు, కట్టా కృష్ణార్జునరావు తదితరులు ప్రసంగించారు. ఈ సందర్భంగా "జై తెలంగాణ జైజై తెలంగాణ", "వర్థిల్లాలి వర్థిల్లాలి బీఆర్ఎస్ వర్థిల్లాలి", "జిందాబాద్ జిందాబాద్ కేసీఆర్ జిందాబాద్" అంటూ పెద్ద పెట్టున నినాదాలిచ్చారు.

# వీధి కుక్కల కాటును నిర్లక్ష్యం చెయ్యొద్దు

## - వైద్యాధికారి డాక్టర్ సరోజ

తరంగాలు అక్టోబర్ 8 చెన్నారావుపేట కుక్క కోతి కరిచిన వెంటనే రన్నింగ్ టాప్ కింద 15 నుండి 20 నిముషాల పాటు సబ్బుతో కడుగాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సరోజ సూచించారు. కరిచిన గాయం పైన ఎలాంటి కట్టు కట్టకుండా చూడాలన్నారు. ఈ మధ్య కాలంలో కుక్క కాటుతో రేబిస్ వ్యాధి సోకి మరణించిన వార్తలు తరుచుగా వింటున్నామని, ప్రజలు సకాలంలో చికిత్స తీసుకుంటే వ్యాధిని అరికట్టి మరణాలు సంభవించ కుండా చూడవచ్చని తెలిపారు. కుక్క, కోతితో పాటు పిల్లి ఎలుక కరిచిన వెంటనే తగు జాగ్రత్తలు తీసుకోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సంప్రదిస్తే అంటి రేబిస్ టీకాలు వేస్తున్నామని తెలిపారు. గత నెలలోనే కుక్క కాటుతో 22 మందికి, కోతి కాటుతో 23 మందికి, ఎలుక కాటుతో 5 గురికి, పిల్లి కాటుతో ముగ్గురికి మొత్తం 53 మందికి టీకాలు వేసినట్లు



తెలిపారు. అక్టోబర్ నెలలో కుడా కేసుల సంఖ్య బాగా పెరిగిందని ప్రజలు కుడా వాటి బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నన్నెబోయిన రమేష్ యాదవ్

నెక్కొండ,అక్టోబర్ 8,తరంగాలు: నెక్కొండ గ్రామంలోని బాధిత కుటుంబాన్ని బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ పరామర్శించారు.నెక్కొండ కు చెందిన వ్యాపార వేత్త కొత్త పెల్లి రాజు మరణించారు. విషయాన్ని తెలుసుకున్న నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ వారి స్వ గృహానికి చేరుకొని భౌతిక కాయనికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, బెగాడ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చెన్నారావుపేట మండల కాంగ్రెస్ కార్యదర్శి చేవ్వ వెంకన్న, రవి, మురళి, సదానందమ్, రాజు, శివ, వెంకటేశ్వర్లు,స్వామి, వీరన్న, తదితరులు పాల్గొన్నారు.



# విద్యతో పాటు క్రీడలలోనూ రాణించాలి

## - 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడలను ప్రారంభించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా






వరంగల్ ప్రతినిధి, 8 అక్టోబర్, తరంగాలు విద్యతో పాటు క్రీడలలోనూ రాణించడం ద్వారా సమగ్ర వ్యక్తిత్వ వికాసం సాధ్యమవుతుందని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా అన్నారు. 69వ వరంగల్ జిల్లా స్థాయి పాఠశాల క్రీడల ప్రారంభోత్సవ కార్యక్రమం వరంగల్ ఓ సిటీ స్టేడియంలో బుధవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డా. సత్య శారదా ముఖ్య అతిథిగా హాజరై, క్రీడలను అధికారికంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, సహనశక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందిస్తాయని అన్నారు.విద్యార్థులు క్రీడలలో పాల్గొని భవిష్యత్తులో ఉన్నత స్థానానికి ఎదగాలని వరంగల్ జిల్లాకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చే విధంగా క్రీడలలో రాణించాలని తెలిపారు. విద్యార్థులు రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ చూపాలని, ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా మద్దతు ఇస్తుందని పేర్కొన్నారు. జిల్లా నలుమూలల నుండి వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఈ క్రీడల్లో పాల్గొంటున్నారు. కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్, ఖోఖో తదితర క్రీడాంశాల్లో పోటీలు నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ సంధ్యారాణి,జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు, జిల్లా యువజన మరియు క్రీడల అధికారిని సత్యవాణి, జిసిడిఓ ఫ్లారెన్స్, డిసిఇబి కార్యదర్శి కృష్ణమూర్తి, జిల్లా పాఠశాల క్రీడల కార్యదర్శి సోనబోయిన సారంగపాణి, జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు పాక శ్రీనివాస్, అధ్యక్షులు మన్నెం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి జలగం రఘువీర్, కోశాధికారి వెంకటేశం, రిటైర్డ్ పిఈటి చెన్నబోయిన రామదాసు, పీజీహెచ్ఎం రాజుబోయిన బిక్షపతి, హనుమకొండ జిల్లా వ్యాయామ విద్య ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కార్యదర్శి కుమార్, అండర్ 19 ఎస్ జిఎఫ్ సెక్రెటరీ నరేడ్ల శ్రీధర్, వరంగల్ జిల్లా వ్యాయామ విద్యఉపాధ్యాయులు, జిల్లాలోని వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

## సంతోష్ బౌతిక దేహానికి నివాళులర్పించిన మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు మాల్యాల సంతోష్ భౌతిక దేహానికి నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను వర్ధన్నపేట మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య పరామర్శించారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ కుమారుడు మల్యాల సంతోష్ మంగళవారం మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న మార్కెట్ చైర్మన్ నరుకుడు వెంకటయ్య, మృతుడి బౌతిక దేహానికి పూల మాల వేసి నివాళులర్పించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట వ్యవసాయ మార్కెట్ కార్యదర్శి శ్రీనివాస్ రాజు, మార్కెట్ సూపర్ వైజర్ భూక్య వెంకన్న, మార్కెట్ సిబంది తదితరులు ఉన్నారు.

## మాజీ డిప్యూటీ మేయర్ చిత్రపటానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు వరంగల్ పెరుకవాడ ప్రాంతానికి చెందిన మాజీ డిప్యూటీ మేయర్ , కాంగ్రెస్ సీనియర్ నాయకులు కి.శే. ఎంబాడీ రవీందర్ సంవత్సరికం బుధవారం జరిగింది. ఈ కార్యక్రమానికి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ముఖ్యఅతిథిగా హాజరై రవీందర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఎమ్మెల్యే వెంట ప్రజా ప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మల్యాల సంతోష్ భౌతిక దేహానికి ఎమ్మెల్యే నాగరాజు నివాళి





వర్ధన్నపేట, అక్టోబర్ 08,తరంగాలు : అనారోగ్యంతో మృతి చెందిన మాల్యాల సంతోష్ భౌతిక దేహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు నివాళులర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వర్ధన్నపేట మండలం నల్లబెల్లి గ్రామానికి చెందిన ఇల్లంద మార్కెట్ కమిటీ డైరెక్టర్ మల్యాల దేవేందర్ కుమారుడు మల్యాల సంతోష్ మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి సంతోష్ భౌతిక దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే వెంట ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి,మరుపట్ల సాయి స్థానిక గ్రామ పార్టీ అధ్యక్షుడు తాటికాయల దిలీప్,కాంగ్రెస్ నాయకులు బిర్రు రాజు, జక్కి గోపాల్, బిర్రు సురేందర్, మండల, గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి లేని విద్యాశాఖ “ఓ గుడ్డి నౌకలా మారింది”

- బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలి
- బడుగు బలహీన వర్గాల ఉత్తమ విద్యార్థులను ఇంత ఇబ్బంది పెడుతున్న ప్రభుత్వం వెంటనే వీరి సమస్యలను పరిష్కరించాలి
- లేని పక్షంలో విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తాం
- బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు



వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 08,తరంగాలు : బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బుధవారం ఏఐఎస్ఎఫ్, పిడిఎస్యూ, ఎంఎస్ఎఫ్, ఏబీఎస్ఎఫ్ మరియు ఐక్య విద్యార్థి సంఘాలు, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వరంగల్ కలెక్టరేట్ ఎదుట భారీ ధర్నా నిర్వహించి, కలెక్టర్ డిఆర్ఓ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు.విద్యార్థుల తరపున ఈ ధర్నా కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు ఎర్రబెల్లి ప్రదీప్ రావు పాల్గొని మద్దతు తెలిపి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు అండగా ఉంటామని ఇచ్చిన హామీలను పూర్తిగా విస్మరించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట తప్పి, విద్యార్థి వర్గాల విశ్వాసాన్ని వమ్ము చేశారు. విద్యాశాఖ మంత్రి లేని రాష్ట్ర ప్రభుత్వం, దిశా లేకుండా నడుస్తున్న ఓ గుడ్డి నౌకలా మారింది. విద్యార్థుల భవిష్యత్తును పణంగా పెట్టే విధంగా ఈ ప్రభుత్వం వ్యవహరిస్తోందని తీవ్రంగా విమర్శించారు.విద్యార్థులు సమాజంలో మార్పుకు మూలస్తంభాలు వారి సమస్యలను విస్మరించడం అనేది రాష్ట్ర అభివృద్ధిని వెనక్కి నెట్టే చర్య అని, పెండింగ్‌లో ఉన్న అన్ని బీఏఎస్ స్కాలర్‌షిప్‌లను తక్షణం విడుదల చేయాలన్నారు. లేని పక్షంలో బీజేపీ విద్యార్థులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ముమ్మరం చేస్తామని హెచ్చరించారు.నినాదాలతో కలెక్టరేట్ పరిసరాలు మారుమోగాయి. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విద్యార్థుల యొక్క తల్లితండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే నాగరాజు పరామర్శ

వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు : ఇటీవల ఆరోగ్యంతో మృతి చెందిన అనుపర్తి యాకయ్య కుటుంబ సభ్యులను వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పరామర్శించారు. వర్ధన్నపేట టౌన్ లోని 1వ వార్డు కు చెందిన అనుపర్తి యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం విషయం తెలుసుకున్న వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు వారి నివాసానికి వెళ్లి యాకయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట ఐనవోలు ఆలయ చైర్మన్ కమ్మగోని ప్రభాకర్ గౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు ఎద్దు సత్యనారాయణ, టౌన్ పార్టీ అధ్యక్షుడు మైస సురేష్ మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పత్రి భాను ప్రసాద్, వరంగల్ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు తుల్లా రవి, మాజీ కౌన్సిలర్ తుమ్మల రవీందర్, కాంగ్రెస్ నాయకులు బెజ్జం పాపరావు, సిలువేరు శ్రీధర్, పులి శ్రీను, వెంకట్, ఎండి అన్వర్, చిటూరి రాజు, పాక సుజాత, తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాట్లు చేయాలి

- ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరణ ఏర్పాట్ల పరిశీలన
- లక్నెపల్లి పోలింగ్ కేంద్రాన్ని క్షేత్ర స్థాయిలో పరిశీలించిన కలెక్టర్
- మోడల్ ఇందిరమ్మ ఇంటిని పరిశీలించిన వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద





వరంగల్ ప్రతినిధి, 8 అక్టోబర్, తరంగాలు: స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు పటిష్ట ఏర్పాటు చేయాలని వరంగల్ జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు.బుధవారం వరంగల్ జిల్లాలోని నర్సంపేట మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో ఏర్పాటుచేసిన స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ స్వీకరణ కేంద్రంలో ఏర్పాట్లను క్షేత్ర-స్థాయిలో పరిశీలించి సమర్థ నిర్వహణకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఎన్నికల సామాగ్రి, రిటర్నింగ్, సహాయ అధికారి స్వీకరణ గదులను, జనరల్ అబ్జార్వర్, వ్యయ పరిశీలకుల గదులు, ఎన్నికల సిబ్బంది, తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పారదర్శకంగా సజావుగా జరగాలని, నామినేషన్ల స్వీకరణకు సంబంధించి తీసుకోవలసిన భద్రతా చర్యలు, పాటించాల్సిన విధానాలు, ప్రజలకు అందుబాటులో ఉండే సౌకర్యాలపై సమీక్షించారు. ఏలాంటి పొరపాట్లు, ఆలస్యం లేకుండా నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ పక్కగా జరగాలని, భద్రతాపరంగా పోలీస్ విభాగంతో సమన్వయం చేసుకోవాల న్నారు. ఈ సందర్భంగా నర్సంపేట మండలంలోని లక్నెపల్లి గ్రామంలోని జెడ్పిహెచ్ఎస్ ప పాఠశాలలో ఏర్పాటుచేసిన మూడు పోలింగ్ కేంద్రాలను కలెక్టర్ సందర్శించి పోలింగ్ కేంద్రాల్లో ఉన్న మౌలిక సదు-పాయాలు ర్యాంపులు, దివ్యాంగులు వృద్ధుల కోసం అవసరమైన సదుపా-యాలు తదితర అంశాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ఓటర్ సురక్షిత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకొనేలా వాతావరణం కల్పించాలని అధికారులను కోరారు. నర్సంపేట ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న మోడల్ ఇందిరమ్మ ఇండ్ల పురోగతిని కలెక్టర్ పరిశీలించి వేగవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్ సీఈఓ రామిరెడ్డి, డిపిఓ కల్పన, ఆర్డీఓ ఉమారాణి ఎంపీడీవోలు శ్రీనివాస్ రావు తదితరులు ఉన్నారు.

## ఇల్లందలో విద్యుత్ అధికారుల పొలం బాట

వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు : విద్యుత్ అధికారులు బుధవారం పొలం బాట కార్యక్రమం నిర్వహించారు. వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో విద్యుత్ శాఖ అధికారులు డిఇటి వరంగల్ ఎన్, వరంగల్ రూరల్ డిఈ ఇంచార్జి ఆనందం,వర్ధన్నపేట ఏడి ఈ నటరాజ్, వర్ధన్నపేట ఏఈ బి తరుణ్ పర్యటించారు. ఈ సందర్భంగా డిఇటి రైతులకు కేపాసిటర్ల ప్రాముఖ్యత, విద్యుత్ వినియోగంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మోటార్లు నడిపేటప్పుడు భద్రతా చర్యల గురించి అవగాహన కల్పించారు.రైతులు ట్రాన్స్ఫార్మర్ లపై ఫ్యూజ్ లు పోయినపుడు సంబంధిత సిబ్బందికి సమాచారం అందిస్తే సరిచేస్తారని, కానీ తమకు తాముగా వేసుకొనే ప్రయత్నం చేసి



ప్రమాదాల బారిన పడవద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లంద లైన్మెన్ లక్ష్మణ్, ఏఎల్ఎం బి సుమన్, ప్రశాంత్, శేఖర్, జేఎల్ఎం బి విజయ్, టి రాజు , రైతులు మునుకుంట్ల ఐలయ్య, కుంభం రాములు, బొంతల మల్లయ్య, ఎండి. యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# భూభారతి దరకాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

## - వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి, 8 అక్టోబర్, తరంగాలు : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న భూభారతి కార్యక్రమం ద్వారా రైతులు సకాలంలో తమ భూ సంబంధిత సమస్యలను పరిష్కరించుకు నేలా చొరవ చూపాలని, దరఖాస్తుల పరిశీలనలో జాప్యానికి తావు లేకుండా వెంటనే ఆర్జీలను పరిష్కరించాలని వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆదేశించారు. బుధవారం కలెక్టర్ డాక్టర్ సత్య శారద అదనపు కలెక్టర్ సంధ్యారాణి తో కలసి నర్సంపేట ఆర్డీఓ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా రెవిన్యూ డివిజన్లోని 6 మండలాల తహసిల్దార్, ఇతర సిబ్బందితో భూభారతి అమలుపై సమీక్ష నిర్వహించారు. రెవెన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తులలో ఆయా మాడ్యుల్స్ లో ఎన్ని అర్జీలు పరిష్కరించారు ? ఎన్ని పెండింగ్ లో ఉన్నాయి? ఎంత మందికి నోటీసులు ఇచ్చారు? క్షేత్రస్థాయి పరిశీలన ప్రక్రియ పూర్తయ్యిందా..? లేదా అనే వివరాలను అడిగి తెలుసుకున్నారు.

**క్షేత్రస్థాయి పరిశీలన**

నిర్ణీత గడువు లోపు అన్ని దరఖాస్తులు పరిష్కారం అయ్యేలా చూడాలన్నారు. దరఖాస్తులు తిరస్కరణకు గురైనట్టయితే అందుకు గల కారణాలు స్పష్టంగా పేర్కొనాలని సూచించారు. సాదా బైనామా, పీఓటీ లకు సంబంధించిన అప్లికేషన్ లను క్షుణ్ణంగా పరిశీలించాలని వెంటనే నోటీసులు జారీ చేస్తూ క్షేత్రస్థాయిలో వెరిఫికేషన్ నిర్వహించాలన్నారు. భూభారతి దరఖాస్తులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని, ఆర్జీల పరిష్కారంలో జాప్యం జరుగకుండా రోజువారీగా దరఖాస్తుల పరిశీలనను పర్యవేక్షిస్తూ..



వేగవంతంగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సమీక్షలో ఆర్డీఓ ఉమారాణి, తహాశీల్దార్లు రవిచంద్ర రెడ్డి, రాజేశ్వరరావు, రాజ్ కుమార్, అబిడ్ అలీ, రమేష్, కృష్ణ, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండాలి

## - డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్

వరంగల్ ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు : వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి ఉండాలని డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు ఆదేశాలతో డిప్యూటీ మాస్ మీడియా అధికారి ఈదురు అనిల్ కుమార్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఖానాపురం పరిధిలోని ఆయుష్మాన్ ఆరోగ్యం మందిరం అశోక్ నగర్ లో నిర్వహిస్తున్న ఇమినైజేషన్ సెషన్స్ పర్యవేక్షించి అవగాహన కల్పించారు. ఇమినైజేషన్ వ్యాక్సిన్లు తీసుకోవడం వలన క్షయ, పోలియో,కామెర్లు,కంటసర్పి,కోరింతదగ్గు,ధనుర్వాతము, మెదడువాపు,న్యుమోనియా ,మీజిల్స్,రూబెల్లా ,జ్వరము, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు, తీవ్ర నీళ్ల విరోచనాలు, కడుపునొప్పి, అందత్వ నివారణ మొదలగు వ్యాధులు రాకుండా ఉంటాయని చెప్పారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరాల వయసు వచ్చే వరకు, వయసుకు తగ్గట్టుగా వ్యాధి నిరోధక టీకాలు ఇప్పించి బిడ్డలకు ఎలాంటి వ్యాధులకు గురి కాకుండా చేయాలని కోరారు. ప్రజలు కూడా ఈ వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన కలిగి తమ బిడ్డల ఆరోగ్యం కోసం వైద్య ఆరోగ్యశాఖ అందించే వ్యాధి నిరోధక టీకాల పట్టిక రూపంలో ఉన్న ప్రతి వ్యాక్సిన్ తమ పిల్లలకు ఇప్పించాలన్నారు. ఐదు సంవత్సరాల లోపు పిల్లలలో సాధారణంగా సీజనల్గా వచ్చే వ్యాధులు తీవ్రమైన నీళ్ల విరేచనాలు, బంక విరోచనాలు, రక్త విరోచనాలు , వామిటింగ్స్ జ్వరము , వ్యాప్తి చెందుతాయి. వీటిని అరికట్టాలంటే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత పాటించాలని, కలుషితం కాని ఆహారము, నీరు తీసుకోవాలని తెలిపారు. ఎవరికైనా పై వ్యాధి లక్షణాలు ఉన్నట్లయితే వెంటనే వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఆశా కార్యకర్తల / ఆరోగ్య



కార్యకర్తలను సంప్రదించి వారి సలహా ప్రకారం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్స్ పాటు తగు చికిత్స తీసుకోవాలని తెలిపారు. గర్భిణీ స్త్రీలు పిల్లలు తగు పౌష్టిక ఆహారము తీసుకొని రక్తహీనత లేకుండా ఉండాలని కోరారు. రక్తహీనత ఉన్న వారు తాగు పరీక్షలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ద్వారా తెలుసుకొని దానికి సరైన చికిత్సలు తీసుకోవాలని కోరారు. అనంతరం రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డెమో అనిల్ కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ వసంత, ఆరోగ్య కార్యకర్తలు రమాదేవి, రమ్య అంగన్వాడి కార్యకర్తలు భారతి, కౌశల్య, కవిత తదితరులు పాల్గొన్నారు

# స్థానిక సంస్థల ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి

## - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారద

- **నేడు (అక్టోబర్ 9న) మొదటి విడతలో 5 మండలాల్లోని 64 ఎంపీటీసీ నామినేషన్ల స్వీకరణ**

వరంగల్ ప్రతినిధి, 8 అక్టోబర్, తరంగాలు : జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలు సజావుగా నిర్వహించుటకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు జిల్లా ఎన్నికల అధికారి కలెక్టర్ డాక్టర్ సత్య శారద బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో రెండు విడతల్లో జడ్పిటిసి, ఎంపిటిసి స్థానాలకు, రెండు విడతల్లో గ్రామ పంచాయతీలకు (సర్పంచ్, వార్డు సభ్యులు) ఎన్నికలు నిర్వహించనున్నామని తెలిపారు. అక్టోబర్ 23 న మొదటి విడతలో వరంగల్ రెవిన్యూ డివిజన్ పరిధిలోని (5 మండలాలు) గీసుగొండ, సంగెం, రాయపర్తి, పర్వతగిరి, వర్ధన్నపేట మండలాల్లో ఎంపీటీసీ, జడ్పిటిసి ఎన్నికలు జరుగుతాయని తెలిపారు. అక్టోబర్ 27 తేదీన రెండవ విడతలో నర్సంపేట రెవెన్యూ డివిజన్ పరిధిలోని (6 మండలాలు) చెన్నారవుపేట, దుగ్గొండి, నల్లబెల్లి, నెక్కొండ, నర్సంపేట, ఖనాపూర్ మండలాల్లో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలు జరుగుతాయని అన్నారు. సర్పంచ్లు, వార్డు సభ్యులకు జిల్లాలో రెండు విడతలుగా ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. నవంబర్ 4వ తేదీన రెండవ విడతలో 5 మండలాలలో 157 సర్పంచ్, 1350 వార్డు మెంబర్లకు, నవంబర్ 8వ తేదీన మూడవ విడతలో 6 మండలాలలో 160 సర్పంచ్, 1404 వార్డు సభ్యులకు, ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మొత్తంగా జిల్లాలోని 317 గ్రామపంచాయతీలలో 2 వేల 754 వార్డులకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. సర్పంచ్ వార్డు, సభ్యుల ఎన్నికలకు సంబంధించి పోలింగ్ నిర్వహించిన అదే రోజు ఫలితాలు వెలుపడతాయని అన్నారు. జడ్పిటిసి, ఎంపిటిసి ఓట్ల లెక్కింపు నవంబర్ 11న ఉంటుందని అన్నారు. నేడు (ఈ నెల 9వ తేదీన) మొదటి విడతలో జిల్లాలోని 5 మండలాలలోని ఐదు జడ్పిటిసి స్థానాలకు నామినేషన్ సేకరించడం జరుగుతుందన్నారు. జిల్లాలో మొత్తం 130 ఎంపీటీసీ స్థానాలకు 694 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అందులో 303 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించి వెబ్ కాస్టింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా జిల్లాలో 317 గ్రామ పంచాయతీలకు గాను 2754 కూలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు, అందులో 69 గ్రామపంచాయతీలలోని 24 వార్డులు క్రిటికల్ గా, 88 గ్రామపంచాయతీల్లోని 780 వార్డులో సెన్సిటివ్ గా, 5 గ్రామపంచాయతీల్లోని 58 వార్డులను హైపర్ సెన్సిటివ్గా గుర్తించి ఎన్నికలు సజావుగా జరుగుటకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. జిల్లాలో మూడు ఎస్ఎస్టి బృందాలు, 22 ఎఫ్ఎస్టి బృందాలు (ప్రతి మండలానికి ఇద్దరు చొప్పున) , 11 అకౌంటింగ్ బృందాలు, 11 అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్లు, 2 కాల్ సెంటర్ లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మొదటి విడతలో




జరిగే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు ఐదు మండలాలకు 23 జోన్లుగా 50 లలో 50 మంది పోలీసు సిబ్బంది ఉండేలా, అదేవిధంగా రెండో విడతలో ఆరు మండలాలలో జరిగే ఎన్నికలకు 29 జోన్లు, 56 రూట్లు, 56 పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. నాలుగో తేదీన జిల్లాలోని ఐదు మండలాలలో జరిగే సర్పంచ్ ఎన్నికలకు 25 జోన్లు, 57 రూట్లు, 57 పోలీస్ బలగాలను, అదేవిధంగా 3వ విడతలో నవంబర్ 8వ తేదీన 6 మండలాలలో జరిగే ఎన్నికలకు 27 జోన్లు 55 రూట్లు 55 పోలీస్ సిబ్బందిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి మండల కేంద్రంలో డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఎన్నికల నిర్వహణకు జిల్లా కేంద్రంలోని ఏనుమాముల మార్కెట్ యార్డులోని గోడౌన్ నెంబర్ 8ఏ, 17ఏ, 17బి, 17సి కౌంటింగ్ సెంటర్లు, స్ట్రాంగ్ రూములను ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికలకు మొదటి విడతలో 1666 (20% రెజర్వ్‌తో కలిపి) పెద్ద జంబో బ్యాలెట్ బాక్స్ లు అవసరం ఉండగా 3319 ఉన్నాయని, 564 మీడియం బ్యాలెట్ బాక్స్ లు మొత్తం 3883 సిద్ధంగా ఉన్నాయన్నారు. రెండవ విడతలో 3304 బ్యాలెట్ బాక్స్ లో అవసరం ఉండగా 3319 అందుబాటులో ఉన్నాయని, 564 మీడియం బాక్సులు మొత్తం 3883 సిద్ధంగా ఉన్నాయని అన్నారు. ఎం సి సి ఉల్లంఘన ఎన్నికల ఏమైనా సమస్యల పరిష్కారానికి హెల్ప్ డేస్ ద్వారా సహాయం పొందవచ్చని తెలిపారు. ఎన్నికలు నిష్పక్షపాతంగా ప్రశాంతంగా జరుగుటకు అందరూ సహకరించాలని లెటర్ ఈ సందర్భంగా కోరారు.

# గోపాల్ భౌతిక దేహానికి పాక్స్ చైర్మన్ కొడగాని నివాళి



వర్ధన్నపేట ప్రతినిధి, అక్టోబర్ 08, తరంగాలు మృతుని భౌతిక దేహానికి నివాళు లర్పించి,బాధిత కుటుంబ సభ్యులను పిఎసిఎస్ చైర్మన్ కొడగాని రాజేష్ కన్నా పరామర్శించారు. వర్ధన్నపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన నల్లతిగల గోపాల్ బుధవారం ఉదయం మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాక్స్ చైర్మన్ కొడగాని రాజేష్ ఖన్నా, గోపాల్ మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో నల్లతిగల రవి, శివ, కమ్మగోని క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతు వ్యక్తి మృతి

- **పంపకాలు చేసిన వారి పక్షపాత వైఖరి వల్ల నిండు ప్రాణం బలి**
- **ఎస్పీ శ్రీనివాసరావు**

తరంగాలు / మెదక్, అక్టోబర్ 08 : హవేలీ ఘనాపూర్ మండలం వాడి గ్రామానికి చెందిన గుడుపల్లి సుభాష్ రెడ్డి(45) తన ఇంటికి వెళ్ళడానికి దారి ఇవ్వకుండా గత 5-6 ఏళ్లుగా ఇబ్బంది పెడతుండడంతో మనసా-ధపానికి గురై ఈ నెల 3వ తేదీన ఆత్మహత్య యత్నం చేసుకున్న విషయం పాఠకులకు విధితమే. కాగా గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతు గుడుపల్లి సుభాష్ రెడ్డి మంగళవారం రాత్రి మృతి చెందారు. ఈ సందర్భంగా సుభాష్ రెడ్డి భార్య అఖిల, తల్లి వినోద లు మాట్లాడుతూ గత ఐదు ఆరు సంవత్సరాల నుండి తన ఇంటికి రాకపోకలు కోసం దారి ఇవ్వాలని, తన ఇరుగు పొరుగు వారిని కోరిన, గ్రామస్తులకు తెలియజేసిన ప్రజావాణిలో కలెక్టర్ కు, పంచాయతీ శాఖ అధికారికి, డిఎస్పి కి, రూరల్ సిఐకి విన్నవించుకున్న పరిష్కారం కాకపోవడంతో మనస్థాపానికి గురైన్నాడని, తను చనిపోతే అయిన సమస్య తీరుతుందని భావించి పొలంలో వేసే గడ్డి మందు తాగి ఆత్మహత్య యత్నం చేసూకున్నాడని తెలిపారు. రెండు నెలల క్రితం జిల్లా పంచాయతీ శాఖ అధికారి సర్వే కోసం వెళ్లగా గ్రామస్తులు సమస్యలు పరిష్కరించు కుంటామని అధికారికి తెలిపారని, ఇంతవరకు దారి ఇవ్వకపోవడంతో మనోవేదన చెంది గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేసుకుంటున్నట్టు ఆడియోలో తమ స్నేహితుల కు వాట్సాప్ ద్వారా సమాచారం పంపినాడు. తాను చనిపోయిన తరువాత ఏదారి అయితే ఇవ్వలేదో అదే దారిలో తన శవ యాత్ర సాగించాలని సుభాష్ రెడ్డి ఆడియోలో సందేశం పంపగా అది గమనించిన స్నేహితులు వెంటనే అతడిని ప్రథమ చికిత్స కోసం



మెదక్ ఏరియా ఆసుపత్రికి తరలించగా ఆరోగ్య పరిస్తితి విషమంగా మారడంతో అక్కడి వైద్యులు గాంధీ ఆస్పత్రి కి అంబులెన్స్ లో తరలించారు. మృతునికి భార్య అఖిల, ఇద్దరు కుమార్తెలు, తల్లి వినోద ఉన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని ఇరు వర్గాలను చెదర గొట్టారు. పంపకాలు చేసిన వారి పక్షపాత వైఖరి వల్ల నిండు ప్రాణం బలి అయ్యిందని, సుభాష్ రెడ్డి ఆడియో సందేశంలో తెలిపిన వ్యక్తులను అదుపులోకి తీసుకున్నట్లు జిల్లా యస్ పి శ్రీనివాస్ రావు చరవాణిలో తెలిపారు.

# వంద శాతం అక్షరాస్యత పెంచడానికే ఉల్లాస్ - ఎంపీడీఓ గీతారెడ్డి



తరంగాలు / తుర్కపల్లి, అక్టోబర్ 08 : సంపూర్ణ అక్షరాస్యతను సాధించడానికి 'ఉల్లాస్' కార్యక్రమం ఎంతగానో తోడ్పాడుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి (ఎంపీడీఓ) గీతారెడ్డి పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం నవభారత్ సాక్షరత కార్యక్రమంలో భాగంగా ఉల్లాస్‌పై వాలంటీర్లకు ఒక రోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కోర్సు డైరెక్టర్‌గా మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) మాలతి వ్యవహరించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ గీతారెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వయోజన విద్య అవశ్యకతను వివరించారు. స్త్రీ, పురుషుల్లో అక్షరాస్యత శాతాన్ని గణనీయంగా పెంచేలా శిక్షణ పొందిన వారందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. అక్షరాస్యతతోనే సామాజిక, ఆర్థిక మార్పులు సాధ్యమవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమ విజయానికి వాలంటీర్లు అంకితభావంతో పనిచేయాలని ఆమె కోరారు. అనంతరం ఎంఈఓ మాలతి మాట్లాడుతూ, రిసోర్స్ పర్సన్స్ (ఆర్పీలు) చెప్పిన అంశాలను పూర్తిగా అవగాహన చేసుకొని, గ్రామ స్థాయిలో వయోజనులందరినీ నిబద్ధతతో అక్షరాస్యులుగా తీర్చిదిద్దే బాధ్యత వాలంటీట్లు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఏపీఓ రమణతో పాటు ఆర్పీలుగా రమేష్, శ్రీలత, శ్రీశైలం పాల్గొని శిక్షణార్థులకు అవగాహన కల్పించారు.

## ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తున్న బీజేపీ

### - కూన శ్రీశైలం గౌడ్




తరంగాలు / కుత్బుల్లాపూర్, అక్టోబర్ 08 భారతీయ జనతా పార్టీ ప్రజాస్వామ్యాన్ని కూని చేస్తుందని కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత బలమైన శక్తి అని, ఓటర్ల జాబితాలో అక్రమ తొలగింపులను అంతం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మల్కాజ్గిరి జిల్లా పరిధిలోని మేడ్చల్ పట్టణంలోని డీసీసీ కార్యాలయంలో బుధవారం 'ఓటు చోరీ' సంతకాల ప్రచార అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ దేశ పౌరుల ఓటు హక్కుల తొలగింపును అంతం చేయాలని కోరారు. భాజపా ప్రభుత్వం రాజకీయంగా దెబ్బతీసేందుకే, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేసేందుకు ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీ ఆలోచనతో దేశవ్యాప్తంగా ఓటర్ల జాబితాలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ఉండేందుకే కాంగ్రెస్ పార్టీ ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని తెలిపారు. టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో మెషిన్ రీడబుల్ ఓటర్ల జాబితాను హక్కుదారుని ఫొటోలతో పాటు, ఎన్నికలకు ముందు ఛాయాచిత్రాలతో కూడిన డ్యూప్లికేషన్, చేర్పుల జాబితాను బహిరంగంగా విడుదల చేసేలా చూడాలని ఆయన పార్టీ నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా డీసీసీ అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి, శాట్ చైర్మన్ శివసేనారెడ్డి, ఎమ్మెల్సీ బస్వరాజ్ సారయ్య, పీసీసీ కార్యదర్శులు గజ్జెల కాంతం, మిథున్ రెడ్డి, నియోజకవర్గం ఇంచార్జు బండి రమేష్, కోలన్ హనుమంత్ రెడ్డి, పీసీసీ సభ్యులు మహిపాల్ రెడ్డి, భూపతి రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, ఎస్ సీ సెల్ అధ్యక్షులు పత్తి కుమార్, మల్కాజ్గిరి సభ్యులు చంద్రశేఖర్ లతో పాటు జిల్లా స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులు, చైర్మన్ లు, ఎస్ సీ, బీసీ, ఎస్ టి, లేబర్ సెల్ నాయకులు, మహిళ నాయకురాలు, యువజన కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యూ ఐ నాయకులు, సేవదళ్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అరుంధతి మద్దెలమ్మ దేవత దేవాలయ నిర్మాణానికి శంకుస్థాపన



తరంగాలు / యాదాద్రి భువనగిరి, అక్టోబర్ 8 : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రము లోని శ్రీ శ్రీ మార్కండేయ మహర్షి మాతృమూర్తి అయిన శ్రీ శ్రీ మరుందతి మద్దెలమ్మ మాత దేవాలయం నిర్మాణం పద్మశాలి కుల సంఘం, గ్రామ ప్రజల ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గతంలో రైతులు, ప్రజలు, తీవ్ర వర్షా బావ పరిస్థితిలో వర్షాలు కురవడానికి, పద్మశాలి కులం మద్దెలమ్మ దేవత ను ఆరాధించినట్లయితే, వర్షాలు సమృద్ధిగా పడి, కరువు కాటకాలు తొలగి, వర్షాలు సమృద్ధిగా పడతాయని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు సూరపల్లి జనార్ధన్, కార్యదర్శులు వంగరి రఘు, సూరెపెల్లి వెంకటేశం, (వాటర్), కోశాధికారి దోర్నాల బిక్షపతి, ప్రచార కార్యదర్శి సింగం కృష్ణ, సూరపెల్లి వెంకటేశం(లవ్ లీ), గంజి వేణు, విడం జనార్ధన్, పగిడిమర్రి విష్ణు, పద్మశాలి కుల సంఘం కమిటీ వారు, శ్రీ మార్కండేశ్వర దేవస్థానం అధ్యక్షులు సూరెపెల్లి కుచేలు, చెరుపెల్లి లక్ష్మయ్య, మిర్యాల రాజరత్నం, గర్దాస్ రాఘవేంద్ర, సంగిశెట్టి నరేష్, గంజి రాములు, గోశిక విష్ణు, మేకని రామకృష్ణ, బాకారం శ్రీనివాసులు, రావిరాల నరసింహ, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం విక్రయిస్తున్న దుకాణం పై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

### - జిల్లా యస్ పి శ్రీనివాస్ రావు



తరంగాలు / మెదక్, అక్టోబర్ 08 : మనోహరాబాద్ మండల పోలీస్ స్టేషన్ పరిధిలోని కాళ్ళకళ్ గ్రామంలో ప్రభాకర్ గౌడ్ కిరాణా షాప్ లో అక్రమంగా మద్యం విక్రయిస్తున్నట్టు సమాచారమందుకున్న మెదక్ టాస్క్ ఫోర్స్ పోలీసులు మెరుపు దాడి నిర్వహించారు. దాడి సమయంలో కిరాణాం దుకాణం లో విక్రయిస్తున్న మొత్తం 120.150 లీటర్ల అక్రమ మద్యం ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసిన మద్యం, నిందితుడిని మనోహరాబాద్ పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అక్రమ మద్యం విక్రయాలు రవాణా నిల్వ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని, ప్రజలు కూడా ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని తెలిపారు.

## జడ్పిటిసి,ఎంపిటిసి ఎన్నికల నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలి - రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని





వరంగల్ ప్రతినిధి, 8 అక్టోబర్, తరంగాలు : జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ రాణి కుమిదిని ఆదేశించారు. బుధవారం రాష్ట్ర ఎన్నికల కార్యాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర అంశాలపై సమీక్షించారు.
ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి పి ఓ కల్పన, పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో 5 జడ్పిటిసి మరియు 64 ఎంపిటిసి స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయని కలెక్టర్ తెలిపారు.నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. ప్రతి మండలంలో ఎంపీడీవో కార్యాలయంలోనే జడ్పిటిసి, ఎంపిటిసి నామినేషన్ల స్వీకరణ జరుగుతుందని తెలిపారు.ఎన్నికల ప్రక్రియను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఆర్ ఓ, ఏ ఆర్ ఓ లకు శిక్షణా కార్యక్రమాలు పూర్తి చేసినట్లు తెలిపారు.అనంతరం జిల్లాలో మొదటి విడత జరుగనున్న జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికల నోటిఫికేషన్ జారీ, నామినేషన్ల స్వీకరణ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలు, భద్రతా ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారి మరియు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా అధికారులు, రిటర్నింగ్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీవోలతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 5 జడ్పిటిసి, 64 ఎంపిటిసి స్థానాలకు మొదటి విడతలో ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అక్టోబర్ 9వ తేదీన నోటిఫికేషన్ జారీ కానున్న నేపథ్యంలో నామినేషన్ల స్వీకరణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా, నిష్పాక్షికంగా నిర్వహించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఎలాంటి విరుద్ధ చర్యలు చోటు చేసుకోకుండా కఠినంగా పర్యవేక్షించాలని సూచించారు. నామినేషన్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతా ఏర్పాట్లుతో శాంతి భద్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలని పోలీసులు అధికారులకు సూచించారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ సజావుగా, శాంతియుతంగా సాగేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేయాలని ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డి పి ఓ కల్పన, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, జిల్లా అధికారులు, తహసిల్దారులు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలతో ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలి – జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ ఆర్సి, అక్టోబర్ 8,తరంగాలు ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర పొందేందుకు నాణ్యత ప్రమాణాలతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి రైతులతో కోరారు. బుధవారం ఆమె నల్గొండ జిల్లా, తిప్పర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఖరీఫ్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం రైతులనుద్దేశించి జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో లాగే ఈ సంవత్సరం ధాన్యం కొనుగోలులో ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు రైతులు పూర్తి సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు .తిప్పర్తి ధాన్యం కొనుగోలు కేంద్రానికి గత సంవత్సరం 75000 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొన్న చరిత్ర ఉందని, దీనిని దృష్టిలో ఉంచుకొని రైతులు నాణ్యతతో కూడిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి తేవాలని, దాన్యంలో తేమ ఎక్కువగా లేకుండా, 17శాతం మించకుండా తీసుకురావాలని, చెత్త,చెదారం, తాలు వంటి వాటితో తీసుకురావద్దని, ధాన్యాన్ని ఆరబెట్టి తీసుకురావాలని, ధాన్యం అమ్మిన రైతులకు 72 గంటల్లో చెల్లింపులు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లా రైతుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం జిల్లాకు 2 డ్రయ్యర్లను ఏర్పాటు చేయగా, ఒకటి తిప్పర్తిలో మరొకటి మిర్యాలగూడలో ఏర్పాటు చేయడం జరిగిందని ,రైతులు అధికారుల సూచనలు, సలహాలు పాటించి మద్దతు ధర పొందేలా చూడాలని అన్నారు. డ్రయ్యర్స్ పై రైతులకు అవగాహన కల్పించాలని మార్కెటింగ్ శాఖ అధికారులను ఆమె ఆదేశించారు రెవిన్యూ అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్ మాట్లాడుతూ గడచిన వారం రోజుల నుండి జిల్లాలో కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వస్తున్నదని, దీనిని దృష్టిలో ఉంచుకొని బుధ,గురు వారం రెండు రోజుల్లో జిల్లాలో 100 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించేందుకు జిల్లా యంత్రాంగం చర్యలు తీసుకున్నదని తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన టార్పాలిన్లు, ధాన్యం తూర్పారబట్టే యంత్రాలు, తేమ కొలిచే యంత్రాలు అన్నిటిని ముందుగానే పంపించడం జరిగిందని, ప్రభుత్వం గ్రేడ్ -ఏ ధాన్యానికి 2389 /- రూపాయలు, కామన్ వెరైటీకి 2369 /-రూపాయల మద్దతు ధరను ప్రకటించిందని, సన్నధాన్యానికి 500 రూపాయల బోనస్ కూడా ఇవ్వనుందని, ఈ సదుపాయాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు. మద్దతు ధర పొందేందుకు రైతులు ప్రభుత్వం ప్రకటించిన 17 పారామీటర్లను పాటించాలని, తేమ 17% మించకుండా చూడాలని, కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని తేదీలవారీగా ఒక షెడ్యూల్ ను రూపొందించి రిజిస్టర్లు నిర్వహించాలని, రైతులందరూ సహకరిస్తే ఎలాంటి ఇబ్బందులు లేకుండా ధాన్యాన్ని కొనుగోలు చేయవచ్చని ఆయన తెలిపారు.జిల్లా సహకార అధికారి పత్యా నాయక్ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా కొనుగోలు చేసిన ధాన్యం వివరాలను తెలియజేశారు.

కాగా గత సంవత్సరం ఖరీఫ్ లో జిల్లాలో మొత్తం 325 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయగా, ఈ సంవత్సరం అంతే మొత్తంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరుగుతున్నది. గత ఖరీఫ్లో 2.90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయగా, మిల్లర్లు సైతం ధాన్యాన్ని కొనుగోలు చేశారు. అయితే ఈ సంవత్సరం పూర్తిగా 6 లక్షల మెట్రిక్ టన్నులు ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు అధికారులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డిఓ వై .అశోక్ రెడ్డి ,డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి వెంకటేశం, మార్కెటింగ్ ఏడి ఛాయాదేవి, తదితరులు ఉన్నారు.






## రైతులకి ఇబ్బంది కలగకుండా చివరిగింజ వరకు ధాన్యం సేకరించాలి

- రైతులు నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలి
- జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్




తరంగాలు / సూర్యాపేట, అక్టోబర్ 8: రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చివరి గింజ వరకు ధాన్యం సేకరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలను ఆదేశించారు. ఖరీఫ్ ( వానాకాలం) 2025-26 సీజన్ కి సంబంధించి ధాన్యం కొనుగోలుపై బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం సమావేశం మందిరంలో ఐకెపి, పిఏసిఎస్, ఎఫ్ పి ఓ, మెప్మా శాఖలకు చెందిన కొనుగోలు కేంద్రాల ఇంచార్జిలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఐకేపీ ద్వారా 158, పి ఏ సి ఎస్ ద్వారా 122, ఎఫ్ పి ఓ ద్వారా 15, మెప్మా ద్వారా 13, మొత్తం 308 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయటం జరిగిందని తెలిపారు. కొనుగోలు కేంద్రాలను వారం రోజుల్లో ప్రారంభించాలని ఇంకా ఎక్కడైనా అవసరం ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలు లోతట్టు ప్రాంతంలో ఉండకుండా ఎత్తైన ప్రదేశాలలో ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి కేంద్రంలో వేయింగ్ మిషన్, విద్యుత్, త్రాగునీరు, ప్లెక్సీపై నిర్వాహకుల పేరు ఫోన్ నెంబర్, టార్పాలిన్ పట్టాలు, పాడి క్లీనర్లు, డ్రైయర్లు, ట్యాబ్ లాంటి మౌలిక వసతులు కల్పించాలని తెలిపారు. దాన్యం కొనుగోలు కేంద్రాలకు చేరినప్పటి నుండి మిల్లులో దిగుమతి అయ్యేవరకు నిర్వాహకులదే బాధ్యత కాబట్టి నిర్వాహకులు జాగ్రత్తగా విధులు నిర్వహించాలని, కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్ పట్టాలు అందుబాటులో ఉంచుకోవాలని, ఎక్కడైనా ఎక్కువ టార్పాలిన్ పట్టాలు అవసరం ఉంటే ముందస్తుగా సర్దుబాటు చేసుకోవాలని అన్నారు. జిల్లా అధికారులు కొనుగోలు కేంద్రాలను తనిఖీలు చేసినప్పుడు ఏమైనా సమస్యలు గుర్తిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుంది కాబట్టి గతంలో జరిగిన తప్పులు దొర్లకుండా ముందస్తుగానే అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు. రైతులు కొనుగోలు కేంద్రాలకు గడ్డి, తాలు, దుమ్ము లేకుండా నాణ్యమైన ధాన్యం తీసుకొచ్చి మద్దతు ధర పొందాలని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు గన్ని సంచులు మండలాల వారీగా షెడ్యూల్ తయారుచేసి ఎం ఎల్ ఎస్ పాయింట్ నుండి పంపిణీ చేయాలని సివిల్ సప్లై డిఎం ను ఆదేశించారు. ధాన్యం కాంటా వేసిన తర్వాత వెంటనే లారీల ద్వారా మిల్లులకు తరలించే విధంగా ట్రాన్స్పోర్ట్ కాంట్రాక్టర్లు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని అన్నారు. కలెక్టరేట్ లో కంట్రోల్ మానిటరింగ్ సిస్టం ఏర్పాటు చేసి రైతుల నుండి ఫిర్యాదు అందగానే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అదనపు కలెక్టర్ కే సీతారామరావు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మిల్లర్ల ధర కంటే ఎక్కువ మద్దత్తు ధర కల్పిస్తుందని గ్రేడ్ ఏ ధాన్యం రకానికి రూ. 2389లు, కామన్ రకానికి చెందిన ధాన్యానికి రూ. 2369లు మద్దతు ధర ఇస్తుందని, అలాగే సన్న రకం వడ్లకు మద్దతు ధరకు అదనంగా రూ. 500లు బోనస్ కల్పిస్తుంది, రైతులు ప్రభుత్వం అందించే మద్దతు ధరకు విక్రయించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్డిఏ పిడి వివి అప్పారావు, డిఎస్ఓ మోహన్ బాబు, డిఎం రాము, డి సి ఓ పద్మ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ హనుమంత రెడ్డి, రవాణా అధికారి జయప్రకాశ్ రెడ్డి, ఐకెపి, పి ఎస్ఎస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 'కాంతార' థియేటర్లకి ఇలా రాకండి - రిషబ్ శెట్టి



కన్నడ నటుడు, దర్శకుడు రిషబ్ శెట్టి స్వీ-య దర్శకత్వంలో నటించిన 'కాంతార చాప్టర్ 1' చిత్రం ప్రపంచవ్యాప్తంగా భారీ విజయాన్ని అందుకుంటోంది. ఈ సినిమాకు ప్రేక్షకుల నుంచి అద్భుతమైన స్పందన వస్తున్న వేళ, రిషబ్ శెట్టి తన అభిమానులకు ఒక ముఖ్యమైన విజ్ఞప్తి చేశారు. థియేటర్లకు దైవ వేషధారణలో రావద్దని ఆయన కోరారు. 'కాంతార' సినిమా చూసేందుకు కొందరు ఉత్సాహవంతులైన అభిమానులు, చిత్రంలోని దైవం తరహా వేషధారణతో థియేటర్లకు వస్తున్నారు. ఈ విషయం రిషబ్ శెట్టి దృష్టికి వెళ్లడంతో ఆయన స్పందించారు. దైవ వేషధారణ అనేది తమ సంప్రదాయంలో అత్యంత పవిత్రమైనదని, దానికి ఎంతో ఆధ్యాత్మిక ప్రాముఖ్యత ఉందని ఆయన గుర్తుచేశారు. ఈ విషయంపై ఆయన మాట్లాడుతూ, "దైవ వేషధారణ మన సంప్రదాయంలో చాలా పవిత్రమైన అంశం. దానికి సంబంధించిన భక్తిని, ఆధ్యాత్మికతను మనమందరం గౌరవించాలి. సినిమా థియేటర్లకు దైవ వేషాలతో రావడం ఆ సంప్రదాయాన్ని వక్రీకరించినట్లు అవుతుంది. దయచేసి అలాంటి పనులు చేయకండి. మనం ఆ పుణ్యాన్ని, పవిత్రతను కాపాడుకోవాలి" అని అభిమానులను అభ్యర్థించారు. 'కాంతార' సినిమా కథ కూడా సంప్రదాయాలు, నమ్మకాల చుట్టూనే తిరుగుతుందని, కాబట్టి అభిమానులు ఈ విషయాన్ని అర్థం చేసుకుని తన విజ్ఞప్తిని గౌరవించాలని ఆయన కోరారు. ప్రస్తుతం రిషబ్ శెట్టి చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ఆయన అభిప్రా-యాన్ని పలువురు అభిమానులు, నెటిజన్లు సమర్థిస్తూ, సంప్రదాయాన్ని గౌరవించాలన్న ఆయన ఆలోచనను ప్రశంసిస్తున్నారు.

# రాబోయే రోజులకు రాణులు ఈ భామలే!

ఈ మధ్య కాలంలో చాలా ఫాస్టుగా స్టార్ హీరోలతో సినిమాలను చుట్టబెట్టేసినవారిలో శ్రీలీల ముందు వరుసలో కనిపిస్తుంది. హిట్ లతో పాటు ఫ్లాపులు పలకరించినప్పటికీ, పరిగెత్తడంలో తనదైన స్పీడ్ చూపిస్తూనే ఉంది. శ్రీలీల స్థాయిలో మిగతా హీరోయిన్స్ ఎవరైనా ప్రభావితం చేయగలుతున్నారా? అనే ఆలోచన చేస్తే ఎవరూ కనిపించడం లేదు కూడా. కానీ ఇటీవల కాలంలో ఎంట్రీ ఇచ్చిన ఇద్దరు హీరోయిన్స్ మాత్రం ఈ కేటగిరీలోకి



ప్రవేశించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఒకరు భాగ్యశ్రీ బోర్సే అయితే మరొకరు రితికా నాయక్.

భాగ్యశ్రీ బోర్సే విషయానికి వస్తే అంద చందాలు పుష్కలంగా ఉన్న అమ్మయేనని చెప్పాలి. తనలో తళుక్కున మెరిసే కళ్లు .. చురుక్కుమనే చూపులు .. మేనిఛాయ .. పాలరాతి శిల్పం వంటి రూపం .. ప్రధానమైన ఆకర్షణ అని చెప్పాలి. ఇంతవరకూ ఆమెకి పెద్దగా హిట్లు పడింది లేదు. కానీ త్వరలో విడుదల కానున్న 'ఆంధ్ర కింగ్ తాలూకా' .. 'కాంత'పై అంచనాలు ఉన్నాయి. రామ్ జోడీగా 'ఆంధ్ర కింగ్ తాలూకా' .. దుల్కర్ సరసన 'కాంత' సక్సెస్ వైపు నుంచి ఆమె కెరియర్ ను ప్రభావితం చేసే అవకాశాలు కనిపిస్తున్నాయి.

ఇక రితికా నాయక్ విషయానికి వస్తే, లుక్స్ పరంగా తను 'అశోకవనంలో అర్జున కల్యాణం'తోనే మంచి మార్కులు కొట్టేసింది. ఆ తరువాత తొందర పడకుండా చేసిన 'మిరాయ్'తో మంచి క్రేజ్ ను సొంతం చేసుకుంది. టైట్ క్లోజప్ లో సైతం ఆమె ఫ్రెష్ ఫేస్ యూత్ ను ఆకట్టుకుంది. వరుణ్ తేజ్ – మేర్లపాక గాంధీ కాంబినేషన్ లోను, ఆనంద్ దేవరకొండ జోడీగా చేస్తున్న 'డ్యూయెట్' సినిమాలపై ఆమె మరిన్ని ఆశలు పెట్టుకుంది. ఇలా ఈ బ్యూటీలు చేస్తున్న సినిమాలు సక్సెస్ అయితే, ఈ ఇద్దరి హవా కొనసాగే అవకాశాలు కనిపిస్తున్నాయి మరి.



# అందాలరాశిని అదృష్టం వరించేనా?



రాశి ఖన్నా.. వెండితెరపై అందాల జలతారు. పాలసరస్సులో తెల్ల తామరలాంటి రాశి ఖన్నాకి అభిమానులు పెరగడానికి ఎక్కువ కాలం పట్టలేదు. అందం .. అమాయకత్వం కలగలిసినట్టుగా ఉండటమే రాశి ఖన్నాకి ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఆమె తన కెరియర్ ను మొదలుపెట్టిన కొత్తలో, అవకాశాల కోసం తొందరపడినట్టుగా కనిపించలేదు. తన బాడీ లాంగ్వేజ్ కి తగిన పాత్రలనే పోషిస్తూ వెళ్లింది. ఈ ప్రయత్నంలో కొన్ని విజయాలు ఆమె ఖాతాలో చేరిపోయాయి. తొలినాళ్లలో రాశి ఖన్నా పెద్దగా స్కిన్ షో కూడా చేయలేదు. అయితే స్కిన్ షో చేయడానికి ఏ మాత్రం మొహమాటపడని కొంతమంది హీరోయిన్స్ నుంచి పోటీని తట్టుకోవడానికీ, బాలీవుడ్ దిశగా అడుగులు వేయడానికి రాశి ఖన్నా కూడా గ్లామర్ డోస్ పెంచే విషయంలో ఒక అడుగు ముందుకు వే-యవలసి వచ్చింది. అయినా టాలీవుడ్ వైపు నుంచి ఆశించిన స్థాయిలో ఆమె ముందుకు వెళ్లలేదు. అందుకు కారణం వరుసగా ఫ్లాపులు ఎదురవుతూ ఉండటమే. ఈ నేపథ్యంలో 2022 తరువాత ఆమె తెలుగులో చేసిన సినిమా ఒకటి ఈ నెల 17న థియేటర్లకు వస్తోంది. ఆ సినిమా పేరే 'తెలుసుకదా'. సిద్ధూ కథానాయకుడిగా నటిస్తున్న ఈ సినిమాకి నీరజ కోన దర్శకత్వం వహించారు. మరో కథానాయికగా శ్రీనిధి శెట్టి కనిపించనుంది. చాలా గ్యాప్ తరువాత వస్తున్న రాశీ ఖన్నాకీ, 'జాక్' ఫ్లాప్ తరువాత వస్తున్న సిద్ధూకి ఈ సినిమా ఫలితం కీలకమనే చెప్పాలి.

# అందాల రాకుమారికి పెరుగుతున్న ఆఫర్లు!



కొంతమంది హీరోయిన్లకు స్టార్ హీరోల జోడీ కట్టే ఛాన్స్ ఆరంభంలోనే వస్తుంది. మరికొంత మంది హీరోయిన్స్ కి అలాంటి అవకాశాలు కాస్త లేట్ గా వస్తాయి. ఇంకొంతమంది హీరోయిన్స్ స్టార్ హీరోల సినిమాలలో వేషాల కోసం తొందరపడకుండా, నిదానంగా తమ కెరియర్ ను కొనసాగిస్తూ ఉంటారు. అలాంటివారి ప్రతిభకు అదృష్టం తోడైతే భారీ సినిమాలు నేరుగా వచ్చి పలకరిస్తాయి. సంచలన విజయాన్ని దోసిట్లో పెడతాయి. అలాంటి హీరోయిన్స్ లో ఒకరిగా రుక్మిణి వసంత్ కనిపిస్తుంది. 'సప్త సాగరాలు దాటి' సినిమా చూసినవారు, అమ్మాయి ఎంత పద్ధతిగా ఉంది అనుకున్నారు. ఈ మధ్య కాలంలో చీరకట్టులో ఇంత అందంగా ఉన్న హీరోయిన్స్ ను చూడలేదని చెప్పుకున్నారు. అయితే ఈ అమ్మాయి చీరకట్టులోనే బాగుంటుందనే అభిప్రాయాలు పెరుగుతూ ఉండటంతో, ఆ ముద్ర నుంచి బయటపడటానికి .. గ్లామరస్ గా మెరవడానికి రుక్మిణి ప్రయత్నం చేస్తూ వచ్చింది. సరిగ్గా ఆ సమయంలో వచ్చిన 'కాంతార చాప్టర్ 1' ఆమె ముచ్చట తీర్చింది. ఈ సినిమాలో యువరాణి పాత్రలో ఆమె గ్లామర్ ప్రత్యేకమైన ఆకర్షణగా నిలిచింది. ఈ సినిమా ఇప్పుడు పాన్ ఇండియా స్థాయిలో బాక్సాఫీస్ బద్ధకాన్ని వదిలి వేస్తోంది. ఈ నేపథ్యంలో కన్నడతో పాటు, తెలుగు .. తమిళ భాషల్లో ఆమెకి ఆఫర్లు పెరుగుతున్నట్టుగా తెలుస్తోంది. తెలుగు ఆడియన్స్ మాత్రం వెంకటేశ్ .. పవన్ కల్యాణ్ .. ప్రభాస్ వంటి సీనియర్ స్టార్ హీరోల సరసన నాయికగా ఈ బ్యూటీ సరిగ్గా కుదురుకుంటుందని అభి-ప్రాయ పడుతున్నారు. త్వరలోనే వారి ముచ్చట తీర-ుతుందేమో చూడాలి. ప్రస్తుతం ఆమె ఎన్టీఆర్ జోడీగా 'డ్రాగన్' చేస్తున్న సంగతి తెలిసిందే.

# పాలరాతి శిల్పానికి ఇది పరీక్షా కాలమే!

తెలుగు తెరపైకి ఈ మధ్య కాలంలో టీనేజ్ లో వచ్చిన హీరోయిన్ ఎవరైనా ఉన్నారా అంటే అది 'కృతి శెట్టి' అనే చెప్పాలి. తన వయసుకు తగిన పాత్రలో ఆమె చేసిన 'ఉప్పెన', సంచలన విజయాన్ని నమోదు చేసింది. తొలి సినిమాతోనే 100 కోట్ల విజయాన్ని సాధించడంతో, ఈ బ్యూటీ ఎక్కడికో వెళ్లిపోతుందని అంతా అనుకున్నారు. నిజంగానే ఆ తరువాత ఆమెకి ఆ స్థాయిలోనే అవకాశాలు వచ్చాయి. అవి హిట్ చిత్రాల జాబితాలోకి చేరిపోయాయి కూడా. అయితే ఆ తరువాత నుంచే ఆమెకి ఇక్కడ కష్టకాలం మొదలైంది. హిట్లు ఎలా వరుసగా వచ్చి వాలాయో, ఫ్లాపులు కూడా అలాగే వచ్చి పడ్డాయి. శంఖంలో పోస్తేనే తీర్థం అయినట్టు, సక్సెస్ లో ఉంటేనే ఎవరికైనా క్రేజు .. డిమాండు ఉంటాయి. అలాంటి సక్సెస్ లేకపోవడంతో కృతి కోలీవుడ్ బాట పట్టింది. అక్కడ ఉంటూనే మల్లూవుడ్ పైనా ఒక లుక్ వేసింది. అయితే మలయాళంలో ఆమెకి '%ూ=వీ%'తోనే పెద్ద హిట్ పడింది. ఆమె కాస్త తేలికగా ఊపిరి పీల్చుకునేలా చేసింది. ఇక తమిళంలో ఆమె కార్తీ సరసన నటించిన 'వా వాథియర్'ను ఈ దీపావళికి రిలీజ్ చేయాలనుకున్నారు. కానీ కొన్ని కారణాల వలన డిసెంబర్ 5వ తేదీకి వాయిదా పడింది. కుమారస్వామి దర్శకత్వం వహించిన ఈ సినిమాపై అంచనాలు ఉన్నాయి. విఘ్నేశ్ శివన్ దర్శక నిర్మాతగా రూపొందించిన 'లవ్ ఇన్సూరెన్స్ కంపెనీ' కూడా డిసెంబర్ 18న విడుదల కానుంది. ప్రదీప్ రంగనాథ్ జోడీగా ఈ సినిమాలో ఆమె సందడి చేయనుంది. ఈ రెండు సినిమాలు ఆమె కెరియర్ కి చాలా కీలకమని చెప్పాలి. ఈ సినిమాలతో ఆమె కోలీవుడ్లో హవా కొనసాగిస్తుందేమో చూడాలి.



Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**